




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 22 సెప్టెంబర్ 2024 : పేజీలు 8


## సంక్షోభంలోనూ సంక్షేమం

**రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, మేజర్ న్యూస్: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆర్థిక సంక్షోభంలోనూ ప్రజలం దరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంబేపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువ జన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకు నేందుకు నేడు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుం టున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్య క్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్లు వారి ఇంటి వద్దనే ప్రతినెల ఒకటో తేదీన 100 శాతం పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. గతంలో వాలంటీర్ల కు నెలకు 5000 జీతం ఇచ్చి వారిని ఎన్నికల ప్రచారానికి ఉపయో గించుకుని వారికి అన్యాయం చేయడం జరిగిందన్నారు. గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఎవరు ఆకలితో పస్తులు 8లో

## సీట్ల పేరుతో రూ. కోట్లు కొల్లగొట్టిందెవరు?




అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ రాజకీయం అంటేనే రక రకాల మనుషులతో ప్రయాణం చేస్తూ అవకాశం వచ్చినప్పుడు చాకచక్యంగా పని చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. అలాంటి రాజకీయాలలో అడుగుపెట్టి రాజకీయ నాయకులుగా కొనసాగాలంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో నాయకుల వారసులకైతే పెద్ద కష్టం కాకపోవచ్చు కానీ, సామాన్యులకైతే మాత్రం చాలా కష్టం. ఇందులో దళితులు రాజకీయంలో ఎదగా లంటే మరింత కష్టం. ఏదో వారికి రిజర్వేషన్ అయిన స్థానాల్లో అయినా తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నిస్తే వారికి సీట్లు ఆశ చూపి వారి ఆశను ఆదాయంగా మార్చు కుని దోచుకునే నాయకులే ఎక్కువయ్యారు. ఇలాంటి సంఘటన రైల్వే కోడూరు నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో టికెట్ కోసం ఆశపడిన ఒక దళిత కుటుంబం కోట్ల రూపాయలు సమ ర్పించుకొని ప్రస్తుతం ఆ డబ్బుల కోసం కాళ్లు అరిగేలా తిరుగుతుందని వారి సన్నిహితులు కోడై కూస్తున్నారు.

**ముంచిన ఆ నాయకుడు ఎవరు?**

రైల్వే కోడూరు టిడిపి టికెట్ ఇప్పిస్తానని చెప్పి భారీగా ఖర్చు చేయించి, ముంచిన ఆ నాయకుడు ఎవరో తెలియదు కానీ, పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న దళిత అభ్యర్థులు మాత్రం ఆయన చేతిలో కీలుబొమ్మయ్యారు. కీలుబొమ్మ అని ఎందుకు అనాల్సి వచ్చిందంటే వారి శక్తికి మించి సొమ్మును అతనికి సమర్పించుకొని ఇప్పుడు ఆయన ఎప్పుడు తిరిగిస్తాడా అని ఆశగా ఎదురు చూస్తున్నారు. మరి రాజకీయాలలో దళితులు సీట్లు సంపాదించాలన్న భారీగా నష్టపోవాల్సి వచ్చిన పరిస్థితి. రైల్వే కోడూరు టికెట్ కోసం ఆశపడి, సంపాదనతో పాటు అప్పులు చేసి మరి ఇప్పుడు తిప్పలు పడుతున్న ఆ దళిత కుటుంబాన్ని చూస్తుంటే రాజకీయ భవిష్యత్తు కోసం తమ కుటుంబ ఆర్థిక స్థితిని కూడా ఘనంగా పెట్టి బలవుతున్న వ్యక్తులను చూస్తుంటే బాధ వేయక మానదు. మరి రైల్వే కోడూరు టిడిపి అసెంబ్లీ టికెట్ కోసం ఆశపడిన కుటుంబం నుండి రాజంపేట నియోజకవర్గంలో బడా నాయకుడిగా చలామణి అయ్యే వ్యక్తి భారీగా ఖర్చు చేయించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మరి ఆశపడ్డ వారికి టిక్కెట్ ఎలాగో దక్కలేదు కనీసం వారి ఇచ్చిన సొమ్ము అయినా తిరిగి ఇచ్చేస్తే కుటుంబాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడేసిన వారవుతారని వారి బంధువులు కోరుకుంటున్నారు.

**రైల్వే కోడూరుపై రాజంపేట నాయకుల పెత్తనం ఎలా?**

రైల్వే కోడూరు టికెట్ దక్కాలంటే రైల్వేకోడూరులో ఉండే నాయకుల సహకారం అవసరం. అయితే అధిష్టానం వద్ద తమకు ప్రత్యేక అభుబంధం ఉందని చెప్పుకుంటూ 8లో

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో... బిటెక్ రవి

వార్త 8లో

## ఇది ప్రజా ప్రభుత్వం ...ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి**

చెన్నూరు, మేజర్‌న్యూస్: అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఇది ప్రజా ప్రభుత్వమని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అవడంతో ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి కాక ముందే ప్రజలకు దగ్గరయ్యామని ప్రభుత్వం వంద రోజులలో సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు అహర్నిశలు ప్రజా సంక్షేమ కోసం పాటు పడుతున్నారన్నారు. రాష్ట్రం సంక్షోభంలో ఉన్నా కూడా ప్రజా శ్రేయస్సు కొరకు అధిక ప్రాధాన్యత సీయం చంద్రబాబు ఇచ్చారన్నారు. దీపావళి కానుకగా మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఇదేళ్లలో తీసుకురాలేని సంస్కరణలను చంద్రబాబు 100 రోజుల్లోనే తీసుకొచ్చారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలు 8లో



# టిడిపి ప్రభుత్వ వైఫల్యం కప్పి పుచ్చు కొనేందుకు లడ్డు పై చంద్రబాబు రాద్ధాంతం

## జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి

కడప ఎర్రముక్కపల్లె, మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి చంద్రబాబు తన 100 రోజుల పరిపాలనా వైఫల్యాలను కప్పి పుచ్చు కొనేందుకు పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలను రాజకీయాల్లోకి లాగడంతో ప్రజల్లో అయోమయం నెలకొందని ఇలాంటి మాటలు చంద్రబాబు కు తగవని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి హితవు పలికారు శనివారం నగరంలోని ఆపార్టీ జిల్లా కార్యాల యం ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు చంద్రబాబు తన 100 రోజుల పరి పాలన జనరంజకంగా ఉందని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. తనకు ఎంతో రాజకీయ అనుభవం ఉందని చెప్పుకుంటున్న చంద్రబా బు ఇలా వెంకటేశ్వర స్వామిని ప్రజల్లోకి తెచ్చి భక్తుల మనోభా వాలు దెబ్బతినే విధంగా మాట్లాడటం విచారకరమన్నారు చంద్రబాబు ఆద్వర్యంలో నడుస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పూర్తి వైఫల్యం చెందిందని ఆరోపించారు ఒక్క వృద్ధాప్య పింఛన్లు తప్ప చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు లాంటి పథకాలను తుంగలో తొక్కారని విమర్శించారు, చంద్రబాబు మహిళలను, రైతులను విద్యార్థు లను, నిరుద్యోగ యువతను మోసం చేశాడని చెప్పారు అమరావతి, విజయ వాడ వరద ముంపు సంఘటనలో బాధితులను ఆదుకోవడం లో టిడిపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు. చంద్ర. బాబు ప్రజా వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు తిరుమల లడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చారని నిప్పులు చెరిగారు కోట్లాదిమంది భక్తులు సందర్శించే తిరుమల పై రాజకీయాలు తగవన్నారు. ఇలాంటి సున్నితమైన అంశాన్ని రాజకీయాల్లోకి లాగి పబ్బం గడుపుకో వాని చూడడం దుర్మార్గమన్నారు. ఇలాంటి విషయాల్లో లోటు పాట్లు ఉంటే అంతర్గతంగా చర్చించి, విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలే తప్ప ప్రజల్లో అలజడిని సృష్టించడం మంచి పద్ధతి కాదన్నారు ప్రధాని




నరేంద్ర మోడీ విజయ వాడ వరద బాధితులను పరామర్శించిక పోవడం శోచనీయమన్నారు ఏపి అంటే బిజెపికి ఎందుకంత అలుసా అని ఎద్దేవా చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలతోపాటు అన్ని వర్గాలు కులాలు, మతాలు కాంగ్రెస్ పార్టీకి సమాన మన్నారు దేశ అభివృద్ధి తమ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని చెప్పారు ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ సంఘసే వకులు సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ లౌకిక, ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కాంగ్రెసు పార్టీకే సాధ్యమన్నారు బిజెపి కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోందని ధ్వజమెత్తారు ఎన్డీయే కూటమి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు ఈ సమావేశంలో మాజీ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకట రమణ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఏ సత్తార్, మాజీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు

# పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమం



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల" లో "స్వచ్ఛతా హీ సేవా" లో భాగంగా 'పచ్చదనం మరియు పరిశుభ్రత' కార్యక్రమం ఐదవ రోజు శనివారం 21 సెప్టెంబరు కళాశాలలో నిర్వహించారు. కళాశాల జాతీయ సేవా పథకం రెండు యూనిట్ల విద్యార్థి వాలంటీర్లు కళాశాలలో విద్యార్థులు పెంచుతున్న నేరేడు మొక్కల తోటలో కళాశాల పరిసరాలలో కలుపు మొక్కలు తీసి శుభ్రం చేసారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ , జాతీయ సేవా పథకము అధికారులు డాక్టర్ జయమ, డాక్టర్ నివేదిత, విద్యార్థి వాలంటీర్లతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జాకిర్ బాషా పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం ఎమ్మెల్యే మాధవిరెడ్డి



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: కడప నగరంలో ఎమ్మెల్యే మాధవిరెడ్డి పర్యటన విజయవంతమైంది. శనివారం ఆమె కడప నగరంలోని పాత కడప సచివాలయంలో వార్డ్ సభ కార్యక్రమంలో భాగంగా సమస్యల పరిష్కార కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులతో కలిసి పాల్గొన్నారు. కడప నగరంలో నీ 20 వ డివిజన్ వి మార్ట్ పక్క సందు (మారుతీ నగర్ -1)నందు ప్రజలు కోరుకున్న పాలనకు 100 రోజులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రీడల్లో మంచి విజయాలను సొంతం చేసుకోవాలి

## వేంపల్లె సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: క్రమశిక్షణ, పట్టుదలతో క్రీడల్లో పాల్గొని మంచి విజయాలను సొంతం చేసుకోవాలని వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు ఆకాంక్షించారు. శనివారం స్థానిక జడ్పీ క్రీడా మైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ సబ్ జూనియర్ పోటీలకు విశిష్ట అతిథిగా ఆయన హాజరయ్యారు. అనంతరం క్రీడాకారులకు కరచాలనం చేస్తూ ప్రోత్సాహించారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. క్రీడలతో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని, దీంతో ప్రశాంత వాతావరణం నెలకొల్పవచ్చన్నారు. ప్రతి క్రీడాకారుడు తమ ప్రతిభను చాటి చెప్పి, తల్లిదండ్రులకు, ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. జడ్పీ బాలుర హెచ్‌ఎం శివమునెమ్మ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు జయప్రద, సంగమేశ్వరరెడ్డి, జనార్ధన్ రెడ్డి, ధర్మారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంధుల ఆశ్రమంలో అన్న దానం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణము కచేరీ రోడ్ శ్రీ వీర అంధుల ఆశ్రమం నందు లింగాల మండలం వెలిదండ్ల గ్రామానికి చెందన గంగిరెడ్డి శ్యామసుందర్ రెడ్డి ప్రథమ వ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి సుబ్బలక్షుమ్మ, కుమారుడు నరేష్ కుమార్ రెడ్డి, కుటుంబ సభ్యులు అద్వర్యలో ఆశ్రమం నందు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు అనిమెలా రామ మోహన్ పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన చక్రాయపేట టిడిపి బీసీ నాయకుడు క్రిష్ణగిరి రమేష్



చక్రాయపేట, మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను చక్రాయపేట టిడిపి బీసీ నాయకుడు క్రిష్ణ గిరి రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. గత కొన్ని రోజులుగా మండలంలో జరుగుతున్న పలు రకాల సమస్యలను ఆయన మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి తప్పకుండా కష్టపడని వారికి ,పార్టీలో క్రమశిక్షణ కలిగిన వారికి తప్పకుండా ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇంచార్జ్ మార్పు విషయంలో గత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలు తాజాగా చక్రాయపేట రమేష్ రాష్ట్ర మంత్రి లోకేష్ ను కలవడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

# రోడ్లపై షాప్ యజమాను చెత్త వేస్తే జరిమానా విధిస్తా

## మున్సిపల్ కమిషనర్ వెంకట నర్సింహారెడ్డి.




బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పుష్పాలిటీ పరిధిలోని షాప్ యజమా నులు రహదారి బహిరంగ ప్రదేశాలలోవెంబడి చెత్త వెయ్యరాదన్నరు . అలా కాకుండా షాప్ యజమానులను ఇష్టానుసారంగా రోడ్లపై చెత్తను వేస్తే వారిని గుర్తించి భారీ జరిమానా వేస్తానని హెచ్చరించారు . ప్రధాన రహదారి సమీపంలో ఉన్న షాప్ యజమానులు గాని గృహంలో నివసించే వ్యక్తులు గాని చెత్తను రోడ్డు వెంబడి బహిరంగ ప్రదేశాలలో ఇష్టానుసారంగా వేస్తున్నారన్నారు.. చెత్త వేయడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. బద్వేల్ మున్సిపాలిటీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్రధాన రహదారుల చెత్తను వేయకుండా ఐకమత్యంగా అందరి సహకారంతో బద్వేల్ మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా చేస్తామని షాప్ వినియోగదారులకు పిలుపు నిచ్చారు. రోడ్ల వెంబడి చెత్తను తొలగించేందుకు మున్సిపాలిటీ సిబ్బంది ప్రతిదినము ఉదయం తొలగిస్తున్నప్పటికి మరల కొద్దిసేపటిది చెత్తను ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా పారేస్తున్నారని దానివల్ల మూగజీవాలైన ఆవులు పందులు ఇతర జంతువులు ప్రధాన రహదారి గుండా సంచరించడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కాబట్టి పట్టణ పరిధిలోని గృహాలకు సంబంధించిన వ్యక్తులు గాని వ్యాపార సంస్థలకు సంబంధించిన వారిని తమ తమ చెత్తను నిలువ చేసుకొని పెట్టుకున్న చెత్తనుస్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రతిరోజు రాత్రి సమయాలలో తొలగించేందుకు ట్రాక్టర్ల నిర్వహిస్తున్నామని అన్నారు. చెత్తను తీసుకొని వెళ్లేందుకుసిబ్బంది ట్రాక్టర్లో వచ్చినప్పుడు మాత్రమే తమ తమ దుకాణాల నిల్వ చేసిన చెత్తను వాహనాలలో వేయవలెనని ఆయన తెలిపారు. అలా వేయకుండా ఇష్టానుసారంగా రహదారుల పైన చెత్త వేసిన వారిని గుర్తించి జరిమానా విధిస్తానని మున్సిపల్ కమిషనర్ వెంకట నరసింహారెడ్డి తెలిపారు

# బీసీ సంక్షేమానికి పెద్దపీట



ములకలచెరువు.మేజర్ న్యూస్ ములకలచెరువు లోని స్థానిక మూడు రోడ్ల కూడలిలో మండల పార్టీ అధ్యక్షుడు పాలగిరి సిద్ధ, తంబాలపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ వారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం జరిగింది. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు అనంతరం రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో బీసీలకు 33% రిజర్వేషన్లు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపడం బీసీల రక్షణ చట్టానికి విధివిధానాల రూపొందించేందుకు అమలు చేసేందుకు తీర్మానించడంపై కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన శుభ సందర్భంగా ప్రతి ఒక్క కార్యకర్త ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వారూ తెలిపారు . ఈ కార్యక్రమం లో వెంకటస్వామి, చింతకుంట్ల కేశవ, చిన్ని కృష్ణ,ఆదినారాయణ, మౌలా, జెసిబి సుధాకర, శంకర్ నారాయణ, సుదర్శన, రవి, నాగమల్లప్ప, ఉమా శంకర్, రెడ్డప్ప,సోము,గాండ్ల రెడ్డప్ప, ఇమామ్ భాష, ప్రతాప్ నాయుడు, సుబ్బి నాయుడు, మంజునాథ నాయుడు, భాస్కర్ నాయుడు, రామాంజులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## ఊటుకూరులో స్వచ్ఛభారత్ ర్యాలీ



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ : గ్రామంలోని ప్రతి ఒక్కరూ గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈవోపీఆర్డి హరి ప్రసాద్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. బిజెపి చేపట్టిన సేవాపక్షోత్సవాలకార్యక్రమం లో భాగంగా శనివారం ఊటుకూరు గ్రామపంచాయతీలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛ భారత్‌పై ర్యాలీ కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పై గ్రామ ప్రజలకు అధికారులు అవగాహన కల్పిం చారు. తదనంతరం గ్రామంలోని చెత్తా చెదరాలను తొలగించి ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఉన్న పరిశ్రమలను శుభ్రంగా ఉంచుకుంటే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి విశ్వనాథ్, మహిళలు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనలు...విజ్ఞానానికి పునాదులు



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం దలవాయి పల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం పరిసరాల విజ్ఞానంలో వ్యవసాయం పాఠ్య భోదనలో భాగంగా ఉపాధ్యాయులు రమణ విద్యార్థులను దగ్గరలోని పంట పొలాల దగ్గరకు క్షేత్ర పర్యటనకు తీసుకు వెళ్లారు. ఒక పంట పండించటానికి రైతు పడే కష్టాన్ని, పంట పొలాలకు నీటి పారుదల కోసం వాడుతున్న డ్రిప్ ఇరిగే షన్ని, సేంద్రియ వ్యవసాయం లాభాలు, రసాయనిక మందులు వాడకం వల్ల కలిగే నష్టాలు, కంపోస్ట్ ఎరువులు,వర్మీ కంపోస్ట్,మొక్కల ఉప యోగాలు, తల్లి వేరు వ్యవస్థ,పీచు వేరు వ్యవస్థ,పుష్పములోని భాగాలు ,ఇలా అనేక అంశాలను ఉపాధ్యాయులు రమణ పిల్లలకు ప్రత్యక్షంగా అవ గాహన కల్పించారు. గ్రామ ప్రజలు ఎదురుపడి ఈ రోజుల్లో వ్యవసాయం గురించి విద్యార్థులుకి తెలియచేయడం ముఖ్యమని, ప్రకృతి నుండి మనము ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు అన్నారు. విద్యార్థులు ఎంతో సంతోషంగా ఎటువంటి అలసట లేకుండా క్షేత్ర పర్యటన అంశాలను అవగాహన చేసుకున్నారు.

# సంక్షేమ పాలనకు చిరునామాగా కూటమి ప్రభుత్వ పాలన

### - ఇది మంచి ప్రభుత్వంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.శనివారం మాలిక్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన మంచి ప్రభుత్వం కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 100 రోజులు కూటమి పాలన ఎంతో అద్భుతంగా సాగిందన్నారు. దీపావళి నుంచి సూపర్ 6లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం, ఉచిత ఇసుక పాలసీని తేవడం ఇలాంటి అనేక కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు .అనంతరం నిర్వహించిన ప్రజాదర్బారులో వినతిపత్రాలు తీసుకొని సమస్యలను పరిష్కారం చేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ప్రమీల, తహసీల్దార్ ఖాజా బీ,వన్ టౌన్ సీఐ చాంద్ బాషా, అన్నిశాఖల అధికారులు, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ విద్యాసాగర్, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రాటకొండ గుర్రప్ప నాయుడు,జనసేన నాయకులు జంగాల శివరాం,నాగూర్ వలి,షంషీర్,ఇంతియాజ్, టిడిపి నాయకులు భాస్కర్, మల్లికార్జున నాయుడు, లక్ష్మన్న, విజయ్‌కుమార్, గురునాథ్‌యాదవ్, జీవి నాయుడు, అన్వర్ బాషా, దాదు, బాబా, శివకృష్ణ, శివ టిడిపి యువ నాయకులు ప్రభాకర్,మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధమ్మ,నాగలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి, అధికారులకు ప్రజలే ఆయువు పట్టు




ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మంచి ప్రభుత్వం సంక్షోభంలోనూ సంక్షేమంలోనూ అభివృద్ధికి రెక్కలు అనే కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి పంచాయతీ రాచపల్లి గ్రామంలో ఉన్న సచివాలయంలో మండల స్థాయి ఉన్నతాధికారులు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట ఎంపీడీవో పాల్గొన్నారు. ముందుగా ఆయన సమావేశంలో సిబ్బందితో, గ్రామస్తులతో, నాయకులతో ప్రమాణం చేయించడం జరిగింది. అనంతరం సమావేశంలో అధికారులు మాట్లాడుతూ అత్యంత ప్రధానంగా ప్రభుత్వానికి, ప్రజలకు ప్రభుత్వ అధికారులు వారదులుగా పని చేస్తారని అన్నారు. ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు రాష్ట్ర ప్రజలే ఆయువు పట్టన్నారు. కావున రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటేనే ప్రభుత్వము, అధికారులు తమ వంతు బాధ్యతగా పనిచేయగలుగుతారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలు సంతృప్తి చెందుతున్నారని ఈ ప్రభుత్వంలో ప్రభుత్వాధికారులు మహోన్నత బాధ్యతగా పరిగణించి ప్రజాసేవ చేస్తూ ఉండటంతో ప్రశంసల వర్షం కురిపిస్తునడం ప్రజల్లో చైతన్యం కలగడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. గడిచిన వంద రోజుల్లో ప్రభుత్వ పరిపాలన సక్రమంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి, నాయకత్వ వ్యవస్థ సక్రమంగా ఉందన్నారు. రాష్ట్రము ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వము రాష్ట్ర ప్రజల మహోన్నతపై దృష్టి పెట్టి పనిచేయడం శుభ సూచకమన్నారు. ముఖ్యమంత్రి నారా .చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రము పరిజ్ఞానంలో ముందంజలో ఉంటుందన్నారు. అనంతరం పంచాయతీ అభివృద్ధి పై సంబంధిత మండల అధికారులకు ఉన్నతాధికారులు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సురేష్ రాజు, రమణ, లక్ష్మి రాజు, బాబయ్య, బాబు జాన్, ఖాదర్బాషా, మల్లికార్జున, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష అభ్యున్నతికి గురజాడ సేవలు అమూల్యమైనవి

### - బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం గురజాడ అప్పారావు జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ముందుగా గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యుదయ భావజాలంతో సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహనీయులలో గురజాడ అగ్రస్థానంలో ఉంటారని పేర్కొన్నారు.గురజాడ 162వ జయంతి సందర్భంగా తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు, తెలుగు భాష అధ్యాపకులు డాక్టర్ తాళం బేడు సాయి శంకర్ రెడ్డి మాట్లాడుతూ స్త్రీ జనోద్ధరణకై, మూఢవిశ్వాసాల నిర్మూలనకై మరియు తెలుగును వాడుక భాషగా చేయుట కొరకు గురజాడ వెంకట అప్పారావు చేసిన కృషి అనన్య సామాన్యమన్నారు. గురజాడ రచించినటువంటి దేశభక్తి,పూర్ణమ్మ,కన్యక,ఆణిముత్యాలుమొదలైన గేయాలను రాగయుక్తంగా ఆలపించారు.సాహిత్యం ద్వారా చైతన్యం తెచ్చేందుకు గురజాడ విస్తృతంగా కృషి చేశారన్నారు.అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గురజాడ సాహిత్యం కృషిని కీర్తించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# మేము సైతం అంటున్న రాజు గుంట యువత



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం పరోప కారానికి ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో ఎప్పుడూ కూడా ఆ గ్రామ యువకులు ముందంజలో ఉంటారు విజయవాడలో జరిగిన విలయతాండవాన్ని చూసి చలించి పోయిన అక్కడ యువకులు ప్రతినిధులు అందరూ కలిసి దాదాపు 70 వేల రూపాయలకు సంబంధించిన సామాగ్రి తీసుకువెళ్లి విజయవాడలోని విలయ తాండ వారికి గురైన ప్రదేశంలోని పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమని చెప్పవచ్చు కష్టాలలో ఉన్న వారికి సహాయం చేయడంలో ఉన్న తృప్తి లక్షల కోట్లు ఇచ్చినా రాదని రాజుగుంటవాసులు తెలియజేస్తుంటారు అందుకు తమకు తోచిన విధంగా యువత అందరూ కలిసి ఇలాంటి పని చేసామనివారు తెలియజేయడం జరిగింది రాజగుంట యువత మాట్లాడుతూ తోటి మనుషులతో ప్రత్యేకంగా తెలుగువారు కష్టాలలో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ సహాయం చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారువిజయవాడ వరదలు కారణంగా ముంపునకు గురిట్కన వాంబే కాలనీ లోని జెడిఎం ఎంసి ఎలిమెంటరీ స్కూల్450 మంది పిల్లలకి గాను 65000 రూపాయల విలువగల 3300 నోట్ పుస్తకాలు, పిల్లలకి కావాల్సిన పెన్నులు, పెన్సీలు మరియు మిగిలిన వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే అదే ప్రాంగణం లో ఉన్న అంగన్వాడీ స్కూల్ లో 5000 విలువగల వస్తువులు ఇవ్వడం జరిగింది. స్కూల్ పిల్లలు మరియు యాజమాన్యం రాజుగుంట గ్రామ ప్రజలకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిర్మలా శిశు భవన్ అనే చిన్న పిల్లల వికలాంగుల ఆశ్రమంలో 5000 రూపాయల గల అవసరమైన వస్తువులు ఇవ్వడం జరిగింది. స్కూల్ కార్యక్రమంలో విజయవాడ మండల విద్య శాఖ అధికారి వేంకటేశ్వర రావు, రాజుకుంట గ్రామ యువకులు నానబాల సురేంద్ర, పవన్,సాయి కిరణ్, నరేష్,దిలీప్ మరియు స్నేహితులు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
సూర్య
www.suryaa.com



# రాయచోటి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

## రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్: రాయచోటి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంబేపల్లి మండలంలోని సంబేపల్లి నుంచి బొగ్గులవారిపల్లె, మరియు బొగ్గులవారిపల్లి నుంచి అంబేద్కర్ నగర్ వరకు కోటి రూపాయలతో మంజూరైన సిమెంటు రోడ్డు పను లను మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాయచోటి నియోజకవర్గం లోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండ లాలలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువలు మౌలిక వసతులు ఏర్పాటుచేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్య మన్నారు. గతంలో రాయ చోటి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉంద న్నారు. నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో పర్యటించి మంచి నీటి సమస్య పరిష్కరించడం జరుగు తోందన్నారు. నియోజక వర్గంలోని ప్రజల కోరిక మేర కు గ్రామాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. బొగ్గులవారిపల్లి గ్రామస్తులు మంత్రికి పూలమాలతో స్వాగతం పలికారు.

# మిట్స్ కళాశాలలో ఎన్.సి.సి క్యాడెట్స్ సెలెక్షన్స్



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) మిట్స్ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్.సి.సి) క్యాడెట్స్ సెలెక్షన్స్ కళాశాల ప్రాంగణంలో బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ ఎంపికలను కళాశాల నందు నిర్వహించినట్లు ఆయన అన్నారు.ఇందులో చిత్తూరు నుంచి 35 ఆంధ్ర బెటాలియన్ నుంచి సుభేదర్ మేజర్ రాకేష్ లాల్,పర్మనెంట్ ఇంస్ట్రక్టర్స్ సతీష్ ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరిగాయని,ఇందుకు సుమారు 100 మందికి పైగా విద్యార్థులు ఈ ఎంపికలకు హాజరైనట్లు,ఇందులో దేహదారుఢ్య పరీక్షలు మరియు పరుగు పంద్యాలు నిర్వహించారన్నారు.ఇందులో 47 మందిని ఎంపిక చేసినట్టు ఇందులో 20 మంది బాలికలు 27 మంది బాలురు ఉన్నట్లు ఆయన అన్నారు.ప్రతిభ కనపరిచిన క్యాడెట్లను కళాశాల కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,యన్.సి.సి లెఫ్టినెంట్ డాక్టర్ యన్.నవీన్ కుమార్ అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు



పుల్లంపేట, మేజర్ న్యూస్ ఎస్‌జిఎఫ్ అండర్ 19 త్రోబాల్, వాలీబాల్, బాల్‌బాడ్మింటన్ జిల్లా సెల క్షన్ మేధా జూనియర్ కాలేజ్ మైదు కూరులో జరిగాయి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి విద్యార్థినీలు త్రో బాల్ లో హర్షిత ఫస్ట్ ఇయర్ సిఈసి, భరత్ టెన్త్ క్లాస్ అలాగే వాలీబాల్‌లో మమత ఫస్ట్ ఇయర్ ఎంపీసీ బాల్ బ్యాడ్మిం టన్‌లో భరత్ టెన్త్ క్లాస్ అత్యధిక ప్రతిభ చూపించి రాష్ట్రస్థాయి జరిగే పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీహరి మాట్లాడుతూ మోడల్ స్కూల్ నందు చదువు తో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

## పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్ న్యూస్ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగం గా నేడు నందలూరు మండలం నందలూరు హైస్కూల్ నందు మొక్కలు నాటి స్వచ్ఛభారత్ పైన అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గారి అధ్యక్షత వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతురాజు మస్తానయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తమ తల్లి పేరు మీద ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని వారు కోరారు కార్యక్రమానికి ముందర హై స్కూల్ నందు చెట్లు నాటడం జరిగింది. కార్య క్రమంలో స్థానిక మాజీ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు బిజెపి నాయకులు ఆదినారాయణ విఠలాచారి హిమగిరినాథ్ జనసేన నాయకులు కొట్టే శ్రీహరి పాఠశాల కమిటీ చైర్మన్ పాల్గొన్నారు

# మిట్స్ విద్యార్థులకు స్వయం ఆన్లైన్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు

కురబలకోట, మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదన పల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు విద్యార్థులకు, అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్ లెర్నింగ్ (ఎన్.పి.టీ.ఈ.ఎల్) మరియు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరిక్షను శనివారం కళాశాలలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ తెలిపారు. ఈ పరీక్షలో 650 మంది నమోదు చేసుకోగా 645 మంది హాజరయినట్లు ఆయన అన్నారు.వివిధ సబ్జెక్టులలో ఆన్లైన్ పరీక్షలను ఎన్.పి. టీ.ఈ.ఎల్ వారు సంవత్సరానికి రెండుసార్లు నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ పరీక్షలలో ఉతీర్ణులయిన విద్యార్థులకు ఆన్లైన్ సర్టిఫికెట్ ను ఎన్.పి.టీ. ఈ.ఎల్ వారు అందజేస్తారని, ప్రతి ఏటా తమ విద్యార్థులు అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన మదనపల్లి తెలుగుదేశం నాయకులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పర్యట నకు విచ్చేసిన ఏపీ ఐటీ,మానవ వనరులశాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను శనివారం అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త పచ్చిపాల రామకృష్ణ ఆచారి,మాజీ కౌన్సిలర్ సుమంత్ కళ్యాణ్, బాబు నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి గురించి మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా పచ్చిపాల రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ వర్ధమాన రాజకీయాల్లో నారా లోకేష్ ఓ ఆణిముత్యం లాంటి వారని కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బంగారు పాళ్యంలో కేవలం 100 రోజుల్లోనే కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక డయాల సిస్ కేంద్రాన్ని నిర్మించడం ఆయన సమర్థతకు నిదర్శనమన్నారు. తన తండ్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో రాష్ట్ర అభివృద్ధిలో నారా లోకేష్ క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని తెలియజేశారు. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని మంత్రికి తెలిపారు. ఎమ్మెల్యేతో కలిసి మదనపల్లె అభి వృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారని రామకృష్ణ ఆచారి తెలిపారు.

# సమస్యలను పరిష్కరిస్తా ప్రజలందరికీ అండగా ఉంటా

## ప్రజా దర్బార్లో టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి వ్యాఖ్య







ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: సంక్షోభంలో సంక్షేమాన్ని అందిం చే ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముక్కా రూపానంద రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమంలో అన్నారు. ఆంధ్రారాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం 100రోజుల సువర్ణ పాలన పూర్తి అయ్యిందని స్పష్టం చేశారు విజయవాడ వరదలు ముంచి ఎత్తుతున్న ఎక్కడ అసహనానికి కురి కాకుండా యవనస్తులతో పోటీపడి చంద్రబాబు ముప్పు ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించారని ఈ సందర్భంగా తెలిపారు చంద్రబాబు మాటలు రాష్ట్ర ప్రగతికి బంగారు బాటలని ముఖ్యమంత్రి సేవలను కొనియాడారు ప్రజాదర్బార్లో దాదాపు 400 అర్జీలు వచ్చాయని ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజలందరికీ అండగా ఉంటానని రూపానంద రెడ్డి ప్రజలకు భరోసానిచ్చారు అనంతరం ముక్కావారి పల్లి పంచాయతీ నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని ప్రతిగడపకు ఇది మంచి ప్రభుత్వం గోడపత్రాన్ని అంటించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సాయి వికాస్ రెడ్డి రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అనంతరం ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది. తీవ్ర ఆర్థిక సమస్యలు వున్నాకూటమి ప్రభుత్వం చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజల మన్ననలను పొందే విధంగా పని చేయడం చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనం రూపానంద రెడ్డి అన్నారు నిరుద్యోగ యువతకు మెగా డియేస్సి, ఒకేరోజు 65.18లక్షల మందికి పింఛన్ పంపిణి, ఒకటో తారీకునే ఉద్యోగులకు జీతాలు, పేదల ఆకలి తీర్చడానికి 5రూపాయలకే అన్న క్యాంటీన్ ల ద్వారా భోజనం అందించడం, రైతుల భూములను వారికే ఇవ్వడం కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు లాంటి కార్యక్రమాల అమలు చేయడం ప్రభుత్వం నిబద్దతకు నిదర్శనమని రూపానంద రెడ్డి వరదల్లో అహర్నిశలు పర్య వేక్షించి ప్రజల్లో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు జనసేన ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర జనసేన రాయలసీమ కన్వీనర్ జోగినేని మనీ పగడాల వెంకటేష్ చంద్రశేఖర్ ఓబులవారిపల్లి తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు వాసుదేవ రెడ్డి మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవిరాజు కమతం నాగరాజు సర్పంచ్ ప్రతాప్ రెడ్డి గిద్దలూరు భాను ప్రకాష్ చప్పిడి రమేష్ బాబు శంకరయ్య తాసిల్దార్ పీర్ ముని ఎంపీడీవో విజయరావు పలు శాఖ అధికారులు డి ఈ బాల నరసింహులు ఎన్డీఏ కూటమి నాయకులు ప్రతాప్ రెడ్డి నాగరాజు కోటి గజేంద్రనాయుడు కస్తూరి రామచంద్ర నాయుడు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

# డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతాం

## మున్సిపల్ కమిషనర్ రాముడు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని నగిరిగుట్ట అరవింద స్కూల్ దగ్గర డ్రైనేజీ పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ రాముడు పరిశీలిస్తూ డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా తక్షణమే చర్యలు చేపడతామని పేర్కొన్నారు. వాటిలో భాగంగా నగరి గుట్టలో డ్రైనేజీ కొద్దిపాటి వర్షం పడిన నిండి పొర్లుతుండతంతో ప్రజలు దుర్వాసనకు ఇబ్బంది పడుతున్నట్లు నగరిగుట్ట టిడిపి నాయకుడు నల్లగారి భాస్కర్ రెడ్డి ఆయన దృష్టికి దృష్టికి తీసుకు తీసుకువెళ్లాడు. నగరి గుట్టలోని కొన్ని వార్డులలో జరుగుతున్న డ్రైనేజీ పనులను ఆయన నాయకులతో కలిసిపరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొన్నిచోట్ల డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది అన్నారు. అలాంటి వాటిని వెంటనే సరి చేస్తామన్నారు. ఈ డ్రైనేజీ సమస్య చాలా కాలము నుండి ఉందన్నారు. ఎన్నో మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. నగిరిగుట్టలో డ్రైనేజ్ సమస్య తలెత్తకుండా చూడాలని కమిషనర్ను టిడిపి నాయకుడు భాస్కర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నా రెడ్డి, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మెంబెర్స్‌తో స్వచ్ఛత హి సేవా ర్యాలీ




కలసపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలసపాడు లోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి,మహబూబ్ బీ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, స్టేట్ గవర్నమెంట్ వారు స్వచ్ఛత హీ సేవ 2024 అనే ప్రోగ్రాంకి సంబంధించి యాక్షన్ ప్లాన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం మన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది. శనివారం డ్వాక్రా మెంబెర్స్ సహకారముతో కలసపాడు మండలములో అన్ని గ్రామ పంచాయతీలలో ర్యాలీ నిర్వహించడం జరిగింది సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు ప్రతి గ్రామ పంచాయతీలోని ఈ క్రింద తెలుపబడిన ప్రోగ్రాములు జరపబడుతుందని ఎంపీడీవో తెలిపారు సఫాయిమిత్ర సురక్ష (మెడికల్ టెస్టు కండక్ట్ చేయడము, శానిటేషన్ కిట్లు అందించడము, వెల్ఫేర్ స్కీములు ఉంటే వారికి అందచేయడము ఈ టీ సి) అనే మూడు రకాల ఈవెంట్లను చేయవలసి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా, ఉత్సాహంతో క్రీడా పోటీలు



ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు పట్టణం లోని బాలల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్రీడా పోటీలు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంతో జరుగుతున్నాయి. విద్యార్థులను ప్రోత్సహించేందుకు మండల విద్యాశాఖ అధికారిసు బ్బారావు, ముద్దనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి, జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజబాబు, వ్యాయామ ఉపాధ్యాయుడు మాధవ రెడ్డి తదితరులు పాల్గొని, విద్యార్థులకు మానసిక ధైర్యాన్ని అందించారు. ముద్దనూరు క్రీడాకారులు క్రీడల్లో తమ ప్రతిభను చూపి ముద్దనూరుకు మంచి పేరు తీసుకురావాలన్న ఆకాంక్షను వ్యక్తపరిచారు. ఈ కార్య క్రమంలో పలువురు అధికారులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘన జీవామృతం తయారీ విదానంపై రైతులకు అవగాహన



వేముల మేజర్ న్యూస్: వేముల మండలం వి.కొత్తపల్లి గ్రామపంచాయతీలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు రామాంజనేయులు రెడ్డి, సుశీల కు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఘనజీవామృతం తయారీ చేయడం జరిగింది. 200 కేజీల ఆవు పేడను తీసుకొని 4 కేజీల పప్పు దినుసుల పిండి,4 కేజీల నల్ల బెల్లం,తగినంత మూత్రం, గుప్పెడు పుట్ట మట్టి , ఆవు మూత్రం తగినంత తీసుకుని అన్నింటినీ బాగా కలిసేలా కల తిప్పడం జరిగింది.మరియు వాటిని పిడకలు చేసి నీడన వారం రోజులు ఆరబెట్టున తర్వాత ఘన జీవామృతం తయారవుతుంది. తయారైన ఘనజీవామృతాన్ని ఏ పంటకైనా పంట పెట్టే ముందు పంట పెట్టిన తర్వాత మొక్కకు అందించడం వలన భూమి సారవంతమై మొక్కకు అన్ని రకాల పోషకాలు తీసుకొని మంచి పంటలు పండుతాయి.మరియు ప్రతి ఒక్కరు ఎటిఎం, డిర్‌పిమ్ మోడల్స్ వేసుకోవాలి అనితెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జీలు వెంకటేష్, రామ్మోహన్, ఐసిఆర్‌పిలు, నరసింహులు, రోజా,లక్ష్మీదేవి, రైతులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య 100 రోజుల పండుగ

## బద్వేలు సమన్వయకర్త రితిష్ రెడ్డి



గోపవరం మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం 100 రోజుల పాలనప్రజల మధ్యలో పండుగలాంటి కార్యక్రమాన్ని నిర్వహించుకుంటుందని బద్వేలు నియోజకవర్గపు సమన్వయకర్త రితిష్ రెడ్డి అన్నారు. గోపవరం మండలం శ్రీనివాసపురంలో ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందరోజుల పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆర్థిక సంక్షోభంలోనూ ప్రజలందరికీ పలు రకాలైన పథకాలను అందిస్తున్నామన్నారు.ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని ప్రజలందరికీ న్యాయం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నేడు వందరోజుల పండుగను ప్రజల మధ్య జరుపుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న ప్రజలు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో జీవనం గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాకుండా సాధ్యం కానివి కూడా అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లలో భాగంగా పేద ప్రజలందరికీ గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో చెప్పిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మేలు కలుగజేస్తుందన్నారు. ఎంపీపీ ధనలక్ష్మి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఎంపీడీవో రామకృష్ణయ్య పలు అంశాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా పిఓపిఆర్డి షేక్ హసీనా కార్యక్రమాలను పర్యవేక్షించారు. సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. కార్యక్రమంలో జడ్పిటిసి జయరామిరెడ్డి మండల టిడిపి ప్రధాన నాయకులు పల్లెం ఎల్లారెడ్డి సుధాకర్ రెడ్డి శంకర్ రెడ్డి భూమిరెడ్డిపల్లి రమణారెడ్డి కొండయ్య కార్యదర్శులు విజయకుమార్ శ్రీనివాసులు రెడ్డి మోషయ్య వెంకటసుబ్బయ్య ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న నువ్వుల తల్లినీ ఆదుకోండి

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్.



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతూన్న చదువుల తల్లి లేఖనను ఆదుకోవాలని ఆయన కోరారు. బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ, పేదరికం కారణంగా వైద్య సేవలు అందుకోలేక బాధపడుతున్న పడిగ లేఖన అనే విద్యార్థికి వైద్య సేవలు అందించడానికి దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ కోరారు. శనివారం సాయంత్రం బద్వేల్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని గుంతపల్లెకు చెందిన పడిగ క్రిస్టఫర్, శిరీష దంపతుల కుమార్తె లేఖన బద్వేలులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నదని తెలిపారు. ఈ బాలిక గత కొద్దిరోజులుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నదని అన్నారు. బాలిక తల్లిదండ్రులు పేద కుటుంబానికి చెందిన వారు కావడం వల్ల, తన శక్తి మేరకు ఆసుపత్రిలో వైద్యం చేయించారు. బాలికకు వ్యాధి నయం కాకపోవడంతో బాలిక తండ్రి ఆటో నడుపుకుంటున్న ఆటోను వైద్య ఖర్చులకోసం అమ్మేశారన్నరు. ఆటో నడుపుకుంటూ వచ్చిన ఆదాయంత బాలికలు వైద్యం అందిస్తుండేవాడు కానీ. ప్రస్తుతం ఆటో అమ్మడం వల్ల వైద్యం చేయించలేక ఇబ్బందులు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాలికకు బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ చేయాల్సి ఉందన్నారు. సర్జరీకి ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందందున, కడు పేదరికంతో బాధపడుతున్న కుటుంబీకులు ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికే వైద్య ఖర్చులకోసం కొంత మొత్తంలో ఉపాధ్యాయుల నుండి బాలికకు అందజేయడం జరిగిందన్నారు. మానవతా దృక్పథంతో దయ గలిగిన దాతలు బాలికను ఆదుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సహాయం చేయదలచిన వారు ఫోన్ పే నెంబర్ 8328469931 (పడిగె శిరీష, విద్యార్థి తల్లి/పడిగె క్రిస్టఫర్ విద్యార్థి తండ్రి) అకౌంట్ నెంబర్ 31519861473 (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బద్వేలు మెయిన్ బ్రాంచ్) ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్‌బి000792 ద్వారా సహాయం చేసి ఆదుకోవాలనన్నారు.బాలికకు వైద్యం చేయించడానికి సహాయం చేయాలని బాలిక తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# బలవంతపు వసుళ్ళకు పాల్పడుతున్న దొంగలు అరెస్ట్

## కేజీనర గంజాయి, 3 బైకులు, 3 కత్తులు, 7 సెల్ ఫోన్లు, రూ.14800 నగదు స్వాధీనం

## పోలీస్ సిబ్బందిని అభినందించిన ఇంచార్జ్ డి.ఎస్.పి రమాకాంత్..



కమలాపురం మేజర్‌న్యూస్ : అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఇన్చార్జి డిఎస్పి రమాకాంత్ అన్నారు, హైవేలపై లారీలు అడ్డగించి దోపిడి చేసిన దొంగల ముఠాను 24 గంటల్లోనే అరెస్టు చేసిన పోలీసులు, శనివారం కమలాపురం పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశంలో కమలాపురం సీఐ రోషన్, కడప సిసిఎస్ సిఐ భాస్కర్ రెడ్డితో కలిసి డి.ఎస్.పి రమాకాంత్ మాట్లాడుతూ హైవేలపై లారీలు తదితర వెహికలను ఆపుతూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న దొంగల ముఠా 9మంది యువకులను అరెస్టు చేయడం జరిగిందన్నారు, వారి వద్ద నుంచి కేజీనర గంజాయి, 3 బైకులు, 3 కత్తులు, 7 సెల్ ఫోన్లు, రూ14800 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు, చదువుకునే యువత గంజాయి లాంటి చెడు వ్యసనాలకు పాల్పడి ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్నారని ఇలాంటి పై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గమనించాలని తెలిపారు, చెడు వ్యసనాలకు అలవాటు పడి, గంజాయి, దొంగతనాలకు అలవాటు పడిన యువత భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు, చాపాడులోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు పాల్పడద్దని తెలిపారు, యువతకు చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియపరిచారు, కమలాపురం ఎస్సై ప్రతాపరెడ్డి, వల్లూరు ఎస్సై సంజీవరాయుడు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# తిరుమల లడ్డును అపవిత్రం చేస్తే సహించం

### శ్రీవారి ప్రసాదంలో కల్తీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



వేంపల్లె మేజర్ న్యూస్: తిరుమల లడ్డును అపవిత్రం చేస్తే సహించబోమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై తిరుపాల్ నాయక్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ శ్రీవారికి ప్రీతి పాత్రమైన లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వుతో కల్తీ నెయ్యి, చేప నూనెను వినియోగించారని వస్తున్న కథనాలు హిందువుల మనోభావాలు తీవ్రంగా కలచివేస్తోందన్నారు. అలాగే గత పాలకులు శ్రీవారి పవిత్రతను దెబ్బతీయడంతో పాటు అన్యమత ప్రచారాన్ని ఒడిగట్టారన్నారు. శేషాచలం కొండల్లోని ఎర్రచందనం కొల్లగొట్టి, ఏడు కొండలను రెండు కొండలు చేశారని ఆరోపించారు. అన్యమతస్తులను ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించడం ద్వారానే ఇలాంటి కుట్రలకు ఆస్కారం ఏర్పడిందన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, బిజెపి నాయకులు రామచంద్రారెడ్డి, సుష్మా, దొంతు సుమన్, చంద్ర, జనసేన నాయకులు డాక్టర్ నందకిషోర్, మల్లికార్జున, దేవా తదితరులు పాల్గొన్నారు.

# ఆ నలుగురు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది

### టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వీరభద్ర రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : హిందువుల మనోభావాల గురించి పులివెందుల వైకాపా పార్టీలోని ఆ నలుగురు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందిని తిరుమల లడ్డూకు కల్తీ నెయ్యి వాడి ప్రజల మనోభావాలు దెబ్బతీశారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేసి విచారణకు ఆదేశిస్తే హిందువుల మనోభావాలతో చంద్రబాబు నాయుడు గారు రాజకీయాలు చేస్తున్నాని పులివెందుల లోని వైకాపా పార్టీ లోని ఆ నలుగురు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వీరభద్ర రెడ్డి అన్నారు హిందువుల మనోభావాల పట్ల వైకాపా పార్టీ నాయకులకు ఎంత గౌరవం ఉందో పులివెందుల నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసు అన్నారు పులివెందుల నడిబొడ్డున గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వెనుక ఉన్న సులభ కాంప్లెక్స్ ను తొలగించామని హిందూ నాయకులు అడిగితే మీ కడుపులో ఏముందని మున్సిపల్ లోని మీ ముఖ్య నాయకుడు హిందూ సంఘాలతో వెటకారంగా మాట్లాడలేదా పులివెందుల గ్రామదేవత అయిన అంకాలమ్మ తల్లి సిరిబండి రస్తాను పూర్తిగా మూసివేసే ప్రయత్నం చేయలేదా పులివెందుల రంగనాథ స్వామి కూరగాయల మార్కెట్ కు దేవుడిని పెరుగు తొలగించి హిందువుల మనోభావాలను దెబ్బతీయలేదా హిందూ వ్యతిరేక కార్యక్రమాలను చేసి ఇప్పుడు హిందూ మనోభావాలు గురించి ఆ నలుగురు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు శ్రీవారి లడ్డు ప్రసాదంని కల్తీ నెయ్యితో అపవిత్రం చేసి క్షమించరాని నేరం చేస్తే వదిలిపెట్టాలా అని ప్రశ్నించారు శ్రీవారు లడ్డు ప్రసాదం కల్తీవిషయం రాజకీయం చేస్తున్నారు అనేవారు స్వచ్ఛమైన ఆవు నెయ్యి కేవలం 320 రూపాయలకు ఎలా దొరుకుతుందో ప్రజలకు వివరణ ఇయ్యాలని అన్నారు

# గురజాల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం వచ్చి 100 రోజులు అయిన సందర్భంగా శనివారం పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం గురిజాల గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పులివెందుల టీడీపీ సీనియర్ నాయకులు మరియు వేంపల్లి మండల పరిశీలకులు అజ్జుగుట్టు రఘునాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 రోజుల ఎన్డీఏ కూటమి పాలన. ఇది మంచి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ 4.000 రూపాయలు, వికలాంగులకు, దివ్యంగులకి 6000 రూపాయిలు ఒకటోవ తేదీనే ఇళ్ల వద్దనే పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ ఇచ్చిన ప్రభుత్వం నిరుద్యోగ యువతకు 16. 437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నారు. పేదవాడీ నోటి వెంట ఆకలి అనే మాట వినకూడదు అని రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 175కు పైగా అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేసి పేదవాడికి అమ్మలా ఆదరించిన ప్రభుత్వం.డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచారు.ఆగస్టు 23 న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13, 326 పంచాయతీలోబి బిఒకేరోజు గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

### అపరిచితుల చేతిలో మోసపోవద్దు



కడప ఐటిఐ సర్కిల్, మేజర్ న్యూస్ :ప్రజలు బ్యాంకు సేవలను వినియో గించుకోవడంతో పాటు, అపరిచితుల చేతిలో మోసపోవద్దని సౌత్ ఇండియా ఇన్వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ నవీన్ కుమార్ ఏరియా మేనేజర్ ధనున్ జయన్ పేర్కొన్నారు. శనివారం వైయస్సార్ ప్రెస్ క్లబ్లో బ్యాంకు ఖాతాదారులకు విద్య, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్.బి.ఐ ఆదేశాల మేరకు సౌత్ ఇండియా ఇన్వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ,రీజినల్ మేనేజర్ నవీన్ కుమార్, ఏరియా మేనేజర్ ధనున్ జయన్ సూచన మేరకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖాతాల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాలో నిర్వహణ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. సామాజిక భద్రత పథకాలు కూడా వర్తిస్తాయని చెప్పారు. సులభతరంగా ఖాతాలను వినియోగించుకునేందుకు ఆన్లైన్ సేవలను కూడా అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు. ఫేక్ మెసేజెస్, అప రిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటిపిల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిం చారు. సందేహాలు ఏమైనా ఉంటే బ్యాంకు మేనేజర్లను, అధికారులను సంప్రదించ వచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఖాతాదారులు, సౌత్ ఇండియా ఇన్వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదగాలి

### మహిళా పి.ఎస్ ఇన్స్పెక్టర్ ఎం.కృష్ణా రెడ్డి



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలమేరకు జిల్లాలోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మహిళా పి.ఎస్ సి.ఐ ఎం.కృష్ణా రెడ్డి విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ ఎం.కృష్ణా రెడ్డి సూచించారు. అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, సోషల్ మీడియా,సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళా పి.ఎస్ సి.ఐ ఎం.కృష్ణా రెడ్డి తెలియజేశారు. కార్యక్రమం లో యాంటి - హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ జి. రాజు, ఎస్.ఐ శాంతమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే ప్రజల సంక్షేమం

### ఇది మంచి ప్రభుత్వం కరపత్రం ఆవిష్కరణ



రాజుపాళెం,మేజర్‌న్యూస్:టిడిపి కూటమి ప్రభుత్వంలో గడిచిన వంద రోజుల్లో మంచి పాలన చూశారని కడప పార్లమెంటు తెలుగు రైతు కార్యనిర్వక కార్యదర్శి కొట్టాల జగన్ మోహన్ రెడ్డి,టిడిపి నాయకులు మానిక్రింద ఖాదర్ బాషాఅన్నారు. శనివారం టంగుటూరు గ్రామంలోని గ్రామ సచివాలయంలో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాన్ని గ్రామ పంచాయతిప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన వంద రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతాయన్నారు. పెన్షన్ల పెంపుదల అన్ని ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు సేవలు అందించడం మెగా డీఎస్సీ అన్నా క్యాంటీన్ పునః ప్రారంభించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరుణమ్మ, ఎంపిటిసి సభ్యుడు గుత్తి దస్తగిరి, పంచాయతికార్యదర్శి బాబు సచివాలయం సిబ్బంది గ్రామ టిడిపి నాయకులు సంజీవరెడ్డి, వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేంపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని అలిరెడ్డిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జెఇ శివ దినేష్ వెల్లడించారు. సం బంధిత ఫీడర్, ఆర్డిఎస్ఎస్ పనుల నిమిత్తం మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. రైతులు, వినియోగదారులు గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# వైకాపాను నామరూపాలు లేకుండా చేస్తాం

## మేడా విజయ శేఖర్ రెడ్డి




రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట నియోజకవర్గం లో వైకాపాను నామ రూపాలు లేకుండా చేస్తామని మేడా విజయ శేఖర్ రెడ్డి తెలియజేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు 100 రోజు లు పరిపాలన సందర్భంగా తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా శేఖర్ రెడ్డి స్థానిక తెదేపా పార్టీ వారి కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో మీడియాతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా సామాన్యులు బాధితులకు ఉన్నంతలో ఉపశ మనం కలిగించడానికి తమ ప్రభుత్వం 100 రోజుల్లో గట్టి ప్రయత్నమే చేసిందని. ఎన్డీఏ కూటమి భాగస్వామిగా కేంద్రంలో పొందిన పలుకుబడితో రాష్ట్రానికి నిధులు ప్రాజెక్టులు సాధిం చడం ద్వారా రాజధాని వంటి కొన్ని కీలక కార్యక్రమాలు పూర్తి కాగలవన నమ్మకాన్ని తమ ప్రభుత్వం కలిగించిందని తెలిపారు. ఇవన్నీ వంద రోజుల పరిపాలన ఒక భాగం మాత్రమే అని ఇంకా రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ఎన్డీయే ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని తెలియజేశారు. ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఒకవైపు నుండి జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించి ఎన్డీయే ప్రభుత్వం మీద విమర్శలు చేయడం సరి కాదని తెలియజేశారు. నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ క్యాలిక్యులేషన్ లేబరేటరీస్ అని పలకడం కూడా రాని వైకాపా పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి చంద్రబాబునాయుడు మీద విమర్శలు చేయడం సరికాదని తెలియ జేశారు. గత ప్రభుత్వం లో ఇసుక ద్వారా లక్షల కోట్ల అవినీతి చేసి ఎలక్షన్లలో వైకాపా నాయకులు ప్రజలకు ఓట్ల కోసం 3000 ఇచ్చిన మాట వాస్తవం కాదా అని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ఇసుకకు సైతం ఉచితంగా ఇస్తున్నా మని అయినా ఎన్డీయే కూటమి ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు, ప్రజలు జగన్ మోహన్ రెడ్డికి ఓటు రూపంలో సరైన సమాధానం తెలియజేశారని 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జంబు సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ బోయన లక్ష్మీ నరసయ్య, రాజంపేట పట్టణ యువత టౌన్ అధ్యక్షులు రాము యాదవ్, వక్ఫ్ బోర్డ్ మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, చుక్క కొండయ్య, శ్రీనివాసులు రెడ్డి, రాజంపేటటౌన్ అసెంబ్లీ అధ్యక్షులు చిన్నేపల్లి హరీష్, షేక్ అలీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# తిరుమల ప్రసాదం కల్తీ బాధ్యులను శిక్షించాలి



సిద్ధవటం మేజర్ న్యూస్ కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదాల అంటే భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారని అటువంటి పరమ పవిత్రమైన లడ్డు ప్రసాదాలను చాప నూనె పంది కొవ్వు కలిపిన నెయ్యి ఉపయోగించి క్షమించరాని దుర్మార్గానికి పాల్పడ్డారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు శనివారం వారు మాట్లాడుతూ తిరుమలలో గత ప్రభుత్వంలో భక్తులకు పెట్టె అన్నదానంలో కూడా నాసిరికం పదార్థాలు వాడి తిరుమలకు అప్రతిష్ట తీసుకొచ్చారు గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు తిరుమలలో ఎన్నో అపవిత్రమైన పనులు చేసి భక్తులను దారుణంగా మోసం చేసి తిరుమల ప్రతిష్టాన్ని మంట గలపాలని ఆరోపించారు పవిత్రమైన తిరుమలను భ్రష్టు పట్టించిన వారిని కఠినంగా శిక్షిం చాలని వారన్నారు కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటరమణ నాయుడు (అజయ్) పాల్గొన్నారు

# 15మంది పేకాట రాయుళ్లను అరెస్ట్



రాజంపేట. మేజర్ న్యూస్‌బీ రాజంపేట మండలం కొత్త బోయినపల్లి గ్రామం అరుంధతి వాడ సమీపంలో శనివారం పేకాట ఆడుతున్న రెండు శిబిరాలపై రూరల్ పోలీసుల దాడులు నిర్వహించారు. ముందస్తు సమాచారం రావడంతో పోలీసులు ఈ దాడులు నిర్వహించారు.ఒక శిబిరం వద్ద 9 మందిని అదుపులో తీసుకొని,35 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.మరో శిబిరం వద్ద ఆరు మంది అదుపులో తీసుకొని, 15వేలు పై చిలుకు స్వాధీనం చేసుకున్నారు.ముద్దాయిలపై కేసు నమోదు చేసి మీడియా సమావేశంలో హాజరు పరిచి కోర్టుకు తరలించినట్లు మన్నూరు రూరల్ సిఐ రామాంజనేయుడు వెల్లడించారు.

# వంద రోజుల్లో అద్భుత పరిపాలన

## ఇంచార్జి జయచంద్ర రెడ్డి



తంబల్లపల్లి మేజర్ న్యూస్ సీఎం చంద్రబాబు నేతృత్వంలో వంద రోజుల్లో రాష్ట్రంలో అద్భుతమైన పరిపాలన సాగిందని తంబల్లపల్లి ఇంచార్జి జయచంద్ర రెడ్డి తెలిపారు, శనివారం తంబల్లపల్లి మండలం లోని కోటాలలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,గత వైకాపా ప్రభుత్వం అస్థులను తనఖా పెట్టి లక్షల కోట్లు రూపాయలను అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీశారని ఆరోపించారు, కూటమి ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూన్నారని తెలిపారు, అభివృద్ధి సంక్షేమాన్ని సమానంగా పరుగులు పెట్టిస్తూన్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు, వందరోజుల్లో సాధించిన ప్రగతి పై ఇంటింటికి వెళ్ళి ప్రజలకు వివరిస్తామన్నారు, కార్యక్రమంలో, తంబల్లపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మల్లికార్జుననాయుడు, జనసేన ఇంచార్జి పోతుల సాయినాథ్,ఎంపిడిఓ సురేంద్రనాథ్, ఎంఈఓ త్యాగరాజు, ఎపియం గంగధర్, ఏపీఓ అంజనప్ప, ఏఈలు అశోక్ కుమార్,హరినాథ్, సుజాత, మండల అధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, సిద్దమ్మ, పురుషోత్తం,రాజంపేట పార్లమెంట్ ఉపా ధ్యక్షుడు కోటాల శివకుమార్,రాష్ట్ర బిసి ఉపాధ్యక్షుడు తులసిధర్ నాయుడు,రాజంపేట పార్లమెంట్ కార్యనివరహక కార్యదర్శి సోముశేఖర్, అనిగానిపల్లి ఆనంద, రేపన బాబు, బియంఆర్, బేరి శ్రీనివాసులు,కృష్ణమూర్తి నాయుడు,కాల నారాయణ, రెడ్డి సాబ్,నంది రెడ్డి,సిద్ధమల్ రెడ్డి,లక్ష్మీనారాయణ, గ్రామ అధ్యక్షుడు సుధాకర్,స్వామి రెడ్డి,నరసింహులు, శంకర్, సాంబ శివ,రామంజులు, మండలం లోని టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఏపీజీబీ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా



పుల్లంపేట, మేజర్ న్యూస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపేట నందు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పుల్లంపేట వారు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడిచెర్ల మల్లికార్జున అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ మేనేజర్ శశికళ విచ్చే శారు.గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూల మాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శశికళ మాట్లాడుతూ బ్యాంకులు విద్యార్థులకు ఉన్నత విద్యకు రుణ సదుపాయం కల్పిస్తున్నదని చిన్నప్పటి నుంచే విద్యార్థులు బ్యాంకు ఖాతాలు తెరిచి కొంత డబ్బును బ్యాంకు లో దాచుకొని భవిష్యత్తులో విద్యా కార్యక్రమాలకు ఉపయోగించు కోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి బ్యాంకు ఖాతాను కలిగి ఉండవలెనని, పొదుపు పాటించవలనని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు గురించి మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధానికి మరియు మూఢా చారాలకు వ్యతిరేకంగా సంఘసంస్కరణ చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రాజయ్య వెంకటరత్నం సుకన్య ఇంద్రావతి చంద్రశేఖర్ వెంకటరామిరెడ్డి ప్రసాద్ రెడ్డి కిషోర్ వెంకటేశ్వర్లు పిడి బాల శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువు పరిశీలించిన రెవెన్యూ అధికారులు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ఒంటిమిట్ట మండలం గంగ పేరు పంచాయతీ పరిధిలోని చిన్న చెరువులో సుమారు 20 ఎకరాలకు పైగా భూ ఆక్రమణకు గురి కావడంతో ఆ గ్రామస్తులు విషయం తెలుసుకుని గత మాసంలో కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం శుక్రవారం ఆర్డీవో, తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు గ్రామస్తులతో చర్చించగా చిన్న చెరువులోని 20 ఎకరాల స్థలాలను కొంతమంది నాయకులు ఆక్రమించుకోవడం జరిగిం దని తెలియజేశారు. అనంతరం అధికారులు ఆక్రమిత పొలాలను పరిశీలించి వేగంగా స్పందించి అక్రమార్కులు ఆక్రమించిన సుమారు 20 ఎకరాల్లో పైగా సాగు చేసుకుని పంటలు వేయడంతో వారికి నోటీసులు ఇచ్చి చొప్ప, వరి పంటలను జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది. కార్యక్రమంలో సంబం ధిత రెవెన్యూ అధికారులు విఆర్ఓ, సర్వేయర్, ఇరిగేషన్ అధికారులు, పోలీస్ అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

# ముక్కా రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వాలు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామపంచాయతిలో ముక్కారూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రూపేష్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత మహిళలు వృద్ధులు సైతం సభ్యత్వానికి మేము సైతం ప్రధాని నరేంద్ర మోడీకి అండగా ప్రధాన నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై సభ్యత్వాలు చేయించుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ జగదాభి కేశవరాజు పోలి సుమంత్ రెడ్డి రూపేష్ రెడ్డి యువసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా గురజాడ జయంతి వేడుకలు



రాజంపేట, మేజర్ న్యూస్ నాటి సమాజంలో వేళ్ళూనుకున్న దురాచారాలపై సాహిత్యం ద్వారా ప్రజలలో చైతన్యం కలిగించిన మహాకవి గురజాడ వెంకట అప్పారావు అని తెలుగు భాషా సంరక్షణ సమితి నాయకులు కొనియాడారు. గురజాడ వారి 162 వ జయంతి సందర్భం గా సరస్వతి విద్యా మందిరంలో వారి చిత్రపటానికి సమితి నాయకులు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు వెంకటరమణ, రామచంద్రయ్య నాయుడు, బి.వి.నారాయణరాజు మాట్లా డుతూ ప్రజలందరికీ అర్థమయ్యే భాషలో రచనలు చేసి వ్యవహారిక భాషకు వన్నె తెచ్చిన మహానుభావుడు గురజాడ అని వారు పేర్కొన్నారు. అభ్యుదయ కవితా పితామహుడుగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న గురజాడ ఆధునిక భాషలో నూతన వరవడిని సృష్టించి కవి శేఖర బిరుదును పొందిన ఘనాపాటి అని వారు శ్లాఘించారు. కార్యక్రమంలో సర స్వతీ విద్యా మందిరం పాఠశాల ఉపాధ్యాయులు పుష్పలత, శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ దత్త విజయానంద స్వామీజీని కలిసిన డాక్టర్ ఎన్.సేతు



మదనపల్లె,మేజర్ న్యూస్ : మైసూర్ శ్రీదత్త పీఠాధిపతి శ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీని శనివారం విజయభారతి స్కూల్ కరస్పాం డెంట్ డాక్టర్ ఎన్.సేతు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం శ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళుతూ మార్గమధ్యంలోని మదనపల్లి-రామసముద్రం మార్గంలోని శ్రీదత్త ఆశ్ర మానికి చేరుకున్నారు. ఆశ్రమంలో రాత్రి స్వామీజీ బస చేశారు. శనివారం మదనపల్లి పట్టణంలోని బెంగళూరు రోడ్డు భారతీ కళాశాలలో జరిగిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా విజయభారతి స్కూల్ కరస్పాం డెంట్ ఎన్.సేతు మర్యాదపూర్వకంగా కలిశారు. స్వామీజీ నుండి ఆశీర్వాదం తీసుకున్నారు.విద్య,రాజకీయంగా అన్నీకలిసి రావాలని సేతును స్వామీజీ దీవించారు. ఈ సందర్భంగా డాక్టర్ సేతు మాట్లా డుతూ పరమ పవిత్రమైన శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థనంద స్వామీజీ ఆశీర్వాదం పొందడం ఆనందంగా ఉందన్నారు.దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన పీఠాధిపతులలో ఆయన ఒకరని కితాబునిచ్చారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో బీటెక్ రవి



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని శనివారం లోపటన్నుతల మరియు బోనాల గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పులివెందుల టిడిపి ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. బీటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల పాలనలో ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల ముందుకు తీసుకొచ్చామని ఆయన అన్నారు. నిరుద్యోగ యువతకు మెగా డిఎస్సీ మీద మొదటి సంతకం చేశారని అన్నారు. అలాగే పింఛన్లు ఒకేసారి వృద్ధులకు 4,000 పెంచరని, వికలాంగులకు 6,000 పెంచారని అన్నారు. ఒకటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. పంచాయతీలకు 1452 కోట్లు ఇచ్చి ప్రాణం పోశారని అన్నారు. నిరుపేదలకు 5 రూపాయలకే అన్నం పెట్టే అన్న కాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామని అన్నారు. ఇంకా మునుముందు ఎన్నో పథకాలు తీసుకొస్తామని అన్నారు. అలాగే దీపావళి నుండి మహిళలకు ఉచితంగా సిలిండర్లు ఇస్తామని అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఐదేళ్ల పాలనలో మూడు సార్లు మాత్రమే అమ్మ వడి ఇచ్చారని,అన్నారు. మన ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి 15000 ఇస్తామని ఆయన అన్నారు. త్వరలోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. అలాగే ఆ గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం అనే కరపత్రాలు అందించామన్నారు. అలాగే మీ గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకొస్తే మేము పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఆ గ్రామంలోని వారు నీటి సమస్య, రెవెన్యూ సమస్యలు వారు దృష్టికి తీసుకువెళ్లగా మేము అధికారులతో మాట్లాడి ఈ సమస్యలు పరిష్కరిస్తామని ఆ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లోకేశ్వరరావు, ఎస్సై మధుసూదన్ రావు, డిప్యూటీ తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి,లింగాల మండల కన్వీనర్ విశ్వనాథ రెడ్డి, మండల నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి, లింగాల మండలంలోని అన్ని గ్రామాల నాయ కులు, లోపటన్నుతల నాయకులు సుధాకర్ రెడ్డి, గంగాముని, ముచేందర్ రెడ్డి, వివేక్,రవి,బొజ్జన్న,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్య సిబ్బంది

## ఇంజక్షన్ కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిందే




కమలాపురం మేజర్ న్యూస్ : వైద్య సిబ్బంది నిత్యం రోగులకు అందుబాటులో ఉండి ప్రస వా లు సైతం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని స్వయానా జిల్లా కలెక్టర్లో తేటి శివశంకర్ ఇటీవల పెండ్లిమర్రి మండలంలోని పి హెచ్ సి తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలు సైతం కమలాపురం వైద్య సిబ్బంది బేఖాతరు చేస్తున్నారు. వైద్య సేవలు పొందాలంటే గంటల తరబడి వేచి ఉండక తప్పడం లేదు. వైద్యులు పరీక్షించి చికిత్స చేసి మందులు, ఇంజక్షన్ చేసుకోవాలని ప్రిస్కిప్షన్ రాసి ఇచ్చిన తర్వాత కూడా రోగులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని జీవంపేటకు చెందిన రేష్మా తీవ్ర జ్వరముతో బాధపడుతున్న తన 8 ఏళ్ల కుమారుడు అబ్దుల్ నజీర్ ను చికిత్స నిమిత్తము ఆసుపత్రికి తీసుకువచ్చింది. అయితే వైద్యులు పరీక్షించి జ్వరం తీవ్రత ఎక్కువగా ఉందని ముందుగా ఇంజక్షన్ చేయించుకొని రమ్మని సూచించారు. ఆమె ఇంజక్షన్ గదికి వెళ్తే అక్కడ గదిలో ఎవరూ లేరు. ఇంజక్షన్ ఎంచుకోవడానికి దాదాపు 8 మంది నిరీక్షిస్తున్నారు. రేష్మా జనరల్ వార్డుకు వెళ్ళింది. అక్కడ ఉన్న సిబ్బంది ఇంజక్షన్ గదికి వెళ్ళమన్నారు. అటు ఇటు తిరిగినప్పటికీ ఇంజక్షన్ గదిలో ఎవరూ లేరు. అప్పుడే అక్కడికి వెళ్లిన పాత్రికేయుల ఎదుట ఆమె తన బాధను వ్యక్తం చేసింది. అనంతరం అక్కడికి వచ్చిన స్టాఫ్ నర్స్ విజయలక్ష్మిని రోగుల పట్ల ఇంత నిర్లక్ష్యం వహిస్తే ఎలా అని విలేకరులు ప్రశ్నిస్తే తమకు పనులు ఉండవా? అని ఆమె వాగ్వివాదా నికి దిగారు. తాము పాత్రికేయలమని చెప్పినప్పటికీ అయితే ఏమి? వీడియో ఎందుకు తీస్తున్నారు? ఎవరిని అడిగి తీస్తున్నారని ఓ పాత్రికేయుని సెల్ ఫోన్ లాక్కుంటూ విఫల ప్రయత్నం చేస్తూ చిందులు తొక్కారు. రోగులంతా ఆమె వైఖరి పట్ల విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు వర గంట పాటు తమను నిర్లక్ష్యం చేసింది కాక ప్రశ్నిస్తున్న పాత్రికేయుల పైన దురుసు ప్రవర్తన ఏమిటి అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు అక్కడ ఉన్నవారు. అక్కడి ఆసుపత్రి సూపరింటెండెంట్ తాజుద్దీన్ ఘట నా స్థలానికి వచ్చినప్పటికీ స్టాఫ్ నర్స్ కు ఏవే గాని చెప్పకపోవడం కోస మెరుపు. అంతకుముందు ఆయనను వివరణ అడిగేందుకు పాత్రికేయులు ఆయన గదికి వెళ్ళగా తాను జూమ్ మీటింగులో ఉన్నానని, పక్క గదిలో ఉన్న డాక్టర్ తో మాట్లాడాలని చెప్పడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం. ఉన్నతాధికారులు ఈ విషయంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

# బంగారు ఆభరణాల చోరీ

ముద్దనూరు మేజర్న్యూస్: ముద్దనూరు బందలకుంట క్రాస్ వద్ద బంగారు ఆభరణాలు చోరీ జరిగినట్లు ముద్దనూరు ఎస్సై మైనుద్దీన్ తెలిపారు. ఎస్సై మైనుద్దీన్ తెలిపిన సమాచారం మేరకు ముద్దనూరు మండలం బందులకుంట గ్రామానికి చెందిన పుల్లయ్య అతని భార్య కడపకు వెళ్లి, తిరిగి బందలకుంటకు పోతుండగా, ముద్దనూరు బందలకుంట క్రాస్ కి కొద్ది దూరంలో వెళ్లేసరికి, వెనుక వైపు నుంచి రెండు మోటార్ సైకిల్ లలో నలుగురు వ్యక్తులు వచ్చి తాము పోలీసులమంటూ ఇక్కడ దొంగతనాలు జరుగుతున్నాయని, మీ వద్ద ఉన్న బంగారు వస్తువులను జాగ్రత్తగా పెట్టుకోవాలని మాయమాటలు చెప్పి బంగారు తాళిబొట్టు, ఉంగరాలను దొంగిలించడం జరిగిందని ముద్దనూరు ఎస్సై మైనుద్దీన్ తెలిపారు . ఈ మేరకు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# సంక్షోభంలోనూ... సంక్షేమం

(మొదటి పేజీ తరువాయి)

ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. పోలవరండ్యాం పూర్తయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు పుష్కలంగా నీరు అందే అవకాశం ఉందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాయ చోటి నియోజకవర్గం కూడా తమ వంతు బాధ్యతగా రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చేందుకు కృషి చేయడం జరుగుతుం దన్నారు ఇందుకు ప్రజలందరూ సహకరించి ముందుకు రావాల న్నారు. అనంతరం మంత్రివర్యులు ఇది మంచి ప్రభుత్వం అనే కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, డిపిఓ ధనలక్ష్మి, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్డిఏ పిడి సత్యనారా యణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




జై వీరబ్రహ్మే జై !! గోవిందమాంబ జై!!



శాశ్వత నిత్య అన్నదాన పథకము

దానములలో కెల్లా గొప్పది అన్నదానము

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి సజీవ సమాధి ప్రాంగణములో మఠాధిపతుల పర్యవేక్షణలో తేది. 01.01.2001 నుండి ప్రారంభమై నిత్య అన్నదానము నిర్విరామముగా జరుగు చున్నది. దాతలు విరివిగా విరాళములు పంపి శ్రీ వీరబ్రహేంద్ర స్వాముల వారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

దాతలు రూ. 2,116-00పైన ఇచ్చు విరాళములను బ్యాంక్‌లో భద్రపరచి, వచ్చు వడ్డీతో అన్నదానము జరుపబడును. అన్నదాతలు విరాళములు యస్.బి.ఐ/ఆంధ్రాబ్యాంకు/ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, బ్రహ్మంగారిమఠం మీద డి.డి.ల / ఆన్‌లైన్ రూపంలో పంపవచ్చును. దాతలు ధాన్య, వస్తువుల రూపముగా సమర్పించదలచిన మఠము కార్యాలయము నందు సమర్పించ గలరని మనవి చేయుచున్నాము.

గమనిక : జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాముల వారి సజీవ సమాధి ప్రాంగణములో అన్నదానము పథకమునకు ఎటువంటి వ్యక్తులను / ఏజెంట్లను గాని, ట్రస్టులు గాని నిర్ణయించలేదు. మీ విరాళము ఈ క్రింది చిరునామాకు పంపి అచ్చు రశీదు పొందగలరని కోరుచున్నాము.

గమనిక : దాతలు విరాళములను నిత్య అన్నదానమునకు డిడిల రూపంలో మరియు ఆన్‌లైన్ రూపంలో వంపవచ్చును.

SBI A/C No. 30830570574, IFSC Code : SBIN0012672 Brahmamgarimattam
APGB A/C No. 19129009930, IFSC Code : APGB0002033 Brahmamgarimattam
Union Bank A/C No. 286110100004146, IFSC Code : UBIN0828611 (Somireddypalli) Brahmamgarimattam

సి. శంకర్ బాలాజీ

ఫిట్‌పర్సన్/సహాయ కమిషనరు, కడప.
జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాముల మఠం,
కందిమల్లాయపల్లె - 516 003, కడప జిల్లా. ఆంధ్రప్రదేశ్


# సీట్ల పేరుతో... రూ. కోట్లు కొల్లగొట్టిందెవరు?

(మొదటి పేజీ తరువాయి)

తమ గొప్పలు చెప్పుకుంటూ ఉన్న రాజంపేట లోని ఒక నాయకుడు రైల్వేకోడూరు టికెట్ ఇప్పిస్తానని చెప్పి ,రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన రాజంపేట లో ఉండే ఒక దళిత కుటుంబం వద్ద భారీగానే సొమ్ము చేసుకున్నారని జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి ఇంతకీ మోసపోయిన దళిత కుటుంబం ఏది, మోసం చేసి టికెట్ తో పాటు వారిచ్చిన సొమ్ము కు కూడా పంగనామాలు పెడుతున్న ఆ నాయకుడు ఎవరో అతి త్వరలోనే పూర్తి వివరాలతో ఆ కుటుంబం బయట పెట్టేందుకు సిద్ధమవుతోంది. మరి అధిష్టానం వద్ద పరపతి ఉందంటూ హంగామాలు చేస్తూ అభ్యర్థిత్వం కోసం ఆశలు పడే వారి నుండి సొమ్ములు వసూలు చేస్తూ, పార్టీకి చెడ్డ పేరు తెస్తున్న నాయకులు ఎవరో తెలియదు కానీ వారిపై అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించి టిడిపి తరుపున పోటీ చేసేందుకు ముందుకు వచ్చే ఆశావహులు మోసపోకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మొత్తానికి అతి కొద్ది రోజుల్లోనే పార్టీని అడ్డం పెట్టుకొని అమాయకుల వద్ద డబ్బులు వసూలు చేసుకుంటున్న నాయకుల చిట్ట బయటకు రానుంది.

# ఇది ప్రజా ప్రభుత్వం... ప్రజా సంక్షేమమే....

(మొదటి పేజీ తరువాయి)



పుష్కలంగా నీరు అందే అవకాశం ఉందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రం అభివృద్ధికి అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాయ చోటి నియోజకవర్గం కూడా తమ వంతు బాధ్యతగా రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చేందుకు కృషి చేయడం జరుగుతుం దన్నారు ఇందుకు ప్రజలందరూ సహకరించి ముందుకు రావాల న్నారు. అనంతరం మంత్రివర్యులు ఇది మంచి ప్రభుత్వం అనే కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, డిపిఓ ధనలక్ష్మి, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్డిఏ పిడి సత్యనారా యణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ, రాష్ట్రీయ క్రీడా విధానాలు లోపభూయిష్టం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి




వేంపల్లె మేజర్ న్యూస్: జాతీయ, రాష్ట్రీయ క్రీడా విధానాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, దీంతో కామన్వెల్త్, ఏషియన్ గేమ్స్, ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ క్రీడా పోటీల్లో అధమ స్థాయిలో ఉన్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. స్థానిక జడ్పీ క్రీడా మైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ సబ్ జూనియర్ పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. క్రీడా రంగంలో ప్రణాళికబద్ధంగా కృషి, ప్రోత్సాహం లేనందున క్రీడాకారుల్లో ప్రతిభ ఉన్న అంతర్జాతీయ స్థాయిలో రానించలేక పోతున్నట్లు విచారం వ్యక్తంచేశారు. హ్యాండ్‌బాల్ క్రీడా 107 ఏళ్ల కిందటే జర్మనీ దేశంలో ప్రారంభమైందన్నారు. ఇప్పటి వరకు మనదేశం ఒక పథకాన్ని కూడా గెలుచుకోలేదన్నారు. క్రొయేషియా, నార్వే, డెన్మార్క్ చిన్న దేశాలు అనేక సార్లు ఒలింపిక్ పథకాలు గెలిచాయన్నారు. క్రీడాకారులు తమ స్వయం కృషితో పథకాలు గెలుచినంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విపరీతమ్మెన హడావుడి చేయడం పరిపాటిగా మారిందన్నారు. అలా కాకుండా ముందే మౌలిక సదుపాయాలు, ఆర్థిక ప్రోత్సాహం కల్పిస్తే సమంజసంగా ఉంటుం దన్నారు. జడ్పీ బాలుర హెచ్‌ఎం శివమునెమ్మ, ఫిజికల్ డ్కెరెక్టర్ రాజశేఖర్, చైతన్య పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, ఉపాధ్యాయులు సంగమేశ్వరరెడ్డి, జయప్రద, విజయభారతి, విజయమునెమ్మ, నాయకులు అమర్, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

**గురజాడ ఆదర్శం..**

గురజాడ అప్పారావు నవయుగ వైతాళికుడు, ఆయన అడుగుజాడలు అందరికీ ఆదర్శమని తులసిరెడ్డి అన్నారు. గురజాడ 162వ జయంతిని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్ సందేశాన్ని సమాజానికి అందించిన దేశభక్తుడు, సంఘసంకర్త అని కొనియాడారు.

# స్టేట్ లెవెల్ క్రీడలకు బీరం విద్యార్థులు ఎంపిక



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఎస్.జి.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో నేడు మైదుకూరులో నిర్వహించిన జిల్లా స్థాయి త్రో బాల్ అండర్ -19 క్రీడల విభాగంలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యార్థులైన ఎ.దినకర్ (ఇంటర్ ఫస్ట్ ఇయర్) సి.గంగిరెడ్డి (ఇంటర్ ఫస్టియర్) కె.శ్రీకాంత్ (పదవ తరగతి ) మరియు వాలీబాల్ అండర్- 19 విభాగంలో ఆర్. జె. మధు హాసిని (పదవ తరగతి), బి. ప్రమోద్ (ఇంటర్ ఫస్టియర్) విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొని స్టేట్ లెవెల్ క్రీడలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ లివిజయాని కన్నా దానికోసం చేసే ప్రయత్నం గొప్పదని అని బీరం విద్యార్థులు నిరూపించారని, బీరం విద్యార్థులు స్టేట్ లెవెల్ లో కూడా గెలిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని ఆయన తన హర్షాన్ని తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్, పి.ఇ.టిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దోమతెరలు తప్పనిసరిగా వాడండి



వేంపల్లె, మేజర్‌న్యూస్: దోమల నియంత్రణకు దోమ తెరలు తప్పని సరిగా వాడాలని మలేరియా అధికారి సిద్దయ్య కోరారు. శనివారం ముతుకూరు గ్రామంలో ఫీవర్, లార్వా సర్వేలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసర ప్రాంతాల ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలన్నారు. అలాగే మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి మూడుసార్లు ల్యాబ్ కు అందజేయాలని ఆదేశించారు. మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికిత్స అందించాలన్నారు. సర్పంచ్ గంగులయ్య, వైద్య సిబ్బంది మాలతి, లింగా రెడ్డి, లక్ష్మిదేవి, ఆశా సర్వస్వతి పాల్గొన్నారు.

# దేవునితో ఆటలాడటం సరైనది కాదు



పులివెందుల, మేజర్‌న్యూస్ : తిరుపతి వెంకన్న స్వామి తో ఆటలాడటం చంద్రబాబు నాయుడుకు జగన్మోహన్ రెడ్డికి సరైన చర్య కాదని కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి లడ్డులో కల్తీ జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు ఆయన మంత్రివర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు చెబుతూ ఉండడం విడ్డూరంగా ఉందన్నారు .సరైన ఆధారాలతో నిరూపించి కల్తీ చేసిన వారిని జైలుకు పంపాలని ఆయన పేర్కొన్నారు. అదే లడ్డు కల్తీ జరగకపోతే జగన్మోహన్ రెడ్డి తిరుపతి లడ్డు పై సిబిఐ ఎంక్వైరీ కోరి తన నిజాయితీని నిరూపించుకొని తనపై నిందలు వేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవచ్చని వేలూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఏది ఏమైనా ప్రపంచంలోనే అత్యధిక భక్తులు కలిగిన తిరుపతి వెంకన్న స్వామి పై ఆయన లడ్డుపై ఇలా నీలాప నిందలు రావడం దేవస్థానానికి చెడ్డ పేరు అని ఆయన అన్నారు. ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయని దేవుడు శాశ్వతమని అలాంటి దేవుని పై ఆయన లడ్డుపై నిందలు వేయడం సరైన చర్య కాదన్నారు ఏది ఏమైనా కేంద్ర ప్రభుత్వం అటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఇటు మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను నమ్మకుండా తిరుపతి లడ్డుపై ఒక అత్యున్నత దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని వేలూరు డిమాండ్ చేశారు

# వరద బాధితులకు నిత్యావసర వస్తువులను అందజేసిన లయోలా డిగ్రీ కళాశాల




పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో గత రెండు రోజుల నుంచి వరదలో ఇబ్బందులకు గురైన కుటుంబాలకు తమ వంతు సహాయం చేయడం కోసం కళాశాల కరస్పాండెంట్ ఆంటోని స్వామి, ప్రిన్సిపల్ అమల్ ఆరోగ్యరాజ్ గారి ఆదేశాల మేరకు కళాశాల ఎన్.ఎస్.ఎస్ వారు కొంత ఆర్థిక సహాయం మరియు నిత్యవసర సరుకులు బాధితులకు అవసరమయ్యే ఇతర కొన్ని వస్తువులను సేకరించారు. వీరితో పాటు భాగంగా కళాశాల విద్యార్థులు కూడా భాగమై కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సేకరించిన నిత్యావసర వస్తువులను యోగి వేమన విశ్వ విద్యాలయ యన్.యస్.యస్. కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకట రామి రెడ్డికి అందజేశారు. శుభ్రత , స్వచ్ఛత వంటి కార్యక్రమాలు కాకుండా ఇలాంటి విపత్తుల సమయంలో కూడా లయోలా డిగ్రీ కళాశాల విద్యార్థులు ముందున్నారని ఆయన అభినందనలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల యన్.యస్.యస్. కోఆర్డినేటర్ కళ్యాణి, వెంగముని యన్.యస్.యస్. వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# భక్తులను మానసికంగా హింసించడం చంద్రబాబుకు తగదు

## భక్తుడు విజయానంద రెడ్డి



కడప అర్బన్ మేజర్ న్యూస్: లడ్డు ల్లో జంతువుల కొవ్వు కలిపారని ముఖ్య మంత్రి చంద్రబాబు చెప్పడం భక్తులను మానసికంగా హింసించడమే అవుతుంద ని,పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల లడ్డుపై రాజ కీయాలు చేయడం తగదని భక్తుడు, ప్రముఖ నాయకుడు విజయానంద రెడ్డి అన్నారు శనివారం నగరంలోని వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గత ప్రభుత్వం దర్శనాలకు సంబంధించి విపరీ తంగా రేట్లు పెంచి వెంకటేశ్వర స్వా మిని భక్తులకు దూరం చేసిందని చెప్పారు, ప్రస్తుత రాష్ట్ర ముఖ్య మంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు ఏకంగా తిరుమల పై రాజకీయాలు చేసి హిందువుల మనో భావాలను దెబ్బ తీస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు పుణ్య క్షేత్రంగా భావించే తిరు మలను ప్రతి విషయంలో లాగి బ్రస్టు పట్టిస్తు న్నారని మండిపడ్డారు.తిరుమల ప్రసాదం పై దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు ముఖ్య మంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబు లడ్డులో పంది కొవ్వు,ఎద్దు కొవ్వు, ఆవు కొవ్వు కలుపుతున్నారని చెప్పడం తిరుమల ప్రతిష్టను దెబ్బ తీయ డమే అవుతుందని చెప్పారు ప్రజల్లో మాట్లాడే ముందు ఆలోచించాలన్నారు కల్తీ నెయ్యి, లేదా నాసిరకం లడ్డు అని సంబోధించాలని సూచించారు ప్రజల్లో ఇలాంటి అనుమానాలు రేకిత్తించడం సమంజసం కాదని చెప్పా రు. ఏవైనా సంఘటనలు జరిగిన ప్పుడు ప్రజల్లోకి రాక ముందే విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు ఈ విషయంలో వైసిపి, టిడిపి రెండు ప్రభుత్వాలు తప్పు చేశాయని ధ్వజమెత్తారు భవిష్యత్తు లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

# అయ్య ఈవో సారు దసరా కైనా శుభ్రం చేయించండి



పులివెందుల,మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో ఉన్న అంకాలమ్మ తల్లి దేవస్థానం రాజగోపురం పనులు పూర్తయినా కూడా అక్కడ ఉన్న కట్టలను చెత్తాచెదారాలను తొలగించాలని అంకాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ కదిరి గంగాధర్ రెడ్డి, మాజీ మండల ప్రెసిడెంట్ బాబా ఫక్రుద్దీన్ లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ మూడో తేదీన దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయని అంతలోగా గుడి ఆవరణంలో ఉన్న వేస్ట్ మట్టిని రాజగోపురానికి ఉన్న కట్టెలను తొలగించాలని వారి కోరారు. అలాగే రాజగోపురానికి తాపల పని కూడా త్వరగా పూర్తి చేయించాలన్నారు. దసరా రోజు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఇంకా పెండింగ్లో ఉన్న పనులను గుత్తేదారులతో మాట్లాడి త్వరగా పూర్తి చేయించాలన్నారు.

# విద్యుత్ అంతరాయానికి సహకరించండి

తొండూరు మేజర్‌న్యూస్: తొండూరు మండల పరిధిలో కొన్ని గ్రామాలలో ఆదివారం విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తొండూరు భద్రంపల్లి మల్లెల సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడమైనది 33 కెవి ఏవి స్విచ్ యొక్క మరమ్మత్తుల కారణంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరుగుతోందని విద్యుత్ శాఖ అధికారులు పత్రికా ముఖంగా వినియోగదారులు మరియు అధికారులు గమనించి మాకు సహకరించవలసిందిగా కోరారు.

# రక్త హీనత బారిన పడకుండా పౌష్టికాహారం తీసుకోవాలి

### అంగన్ వాడి సూపర్వైజర్ సుభద్ర

చక్రాయపేట,మేజర్న్యూస్: గర్భవతులు, బాలింతలు రక్తహీనత బారిన పడకుండా ఐరన్ మాత్రలతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభద్ర పేర్కొన్నారు. పౌష్టికాహారం మహోత్సవాలు సందర్భంగా శనివారం మండలంలోని చిలేకాంపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని నారపురెడ్డి గారి పల్లెలో పౌష్టికాహారం మాసోత్సవాలు నిర్వహించి మహిళాలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలతో పాటు కిషోర బాలికలలో ఎక్కువగా రక్త హీనత అనేది ఉంటున్నట్లు చెప్పారు. రక్త హీనత ఉంటే రోగాల భారిన పడే అవకాశం ఉందని కాబట్టి ఆకు కూరలు, తృణ ధ్యానాలు, పండ్లు, గుడ్లు, బెల్లం, ఖర్జూరం వంటి పౌష్టికాహారం తప్పకుండా ప్రతి రోజు తీసుకోవాలని కోరారు. గర్భవతులకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే బాల అమృతం, బాల సంజీవని కీట్లు ఎంతో బలవర్ధక ఆహారం అన్నారు. రక్త హీనత రాకుండా ఆరికట్టి మంచి ఆరోగ్య కరమైన బిడ్డకు జన్మనిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఏఎన్ఎం గంగవాణి, అంగన్వాడీలు రవణమ్మ, శ్రీవాణి, రెడ్డెమ్మ, మీనా, హరిత, ఆశా వర్కర్ శారద, పంచాయతీ కార్యదర్శి చిన్న ఈశ్వరయ్య, విజయ్ కుమార్ నాయక్, పాల్గొన్నారు.

# సమాజ వాస్తవ చిత్రణే కన్యాశుల్కం

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్ మేజర్ న్యూస్: ఆనాటి సమాజంలో ఉన్న అనేక సమస్యల వాస్తవ రూపమే గురజాడ అప్పారావు కన్యాశుల్కమని, నాటకం లో సంఘంలో ఉన్న దురాచారాలను తూర్పారాపట్టారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. శనివారం గురజాడ 162 వ జయంతిని కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ దీనికి అధ్యక్షత వహించారు ఇందులో ప్రధాన వక్తగా మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ తెలుగు భాషా సాహిత్యాల్లో ఆధునికతను ప్రవేశపెట్టి ఆచరణ,యోగ్యత, సామాజిక శ్రేయస్సు అనే మూడింటిని సామాజిక ధ్యేయంగా స్వీకరించి తను ఆచరించి చూపిన గొప్ప దార్శనికుడని, భాషా సాహిత్యాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని, ఆ మార్పులకను గుణంగా కన్యాశుల్క నాటక రచన జరిగిందని అన్నారు. జీవితమంత గొప్పది కన్యాశుల్కమని, వాస్తవికతను ఇంత గొప్పగా చిత్రించిన నాటకంభారతదేశంలో మరొకటి లేదని,అందుకే గురజాడను మహాకవి యుగకర్త అన్నారని చెప్పారు ప్రిన్సిపాల్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తో కలిసి వ్యవహారిక భాషోద్యమానికి గురజాడ చేసిన కృషి స్ఫూర్తిదా యక మన్నారు వైస్ ప్రిన్సిపాల్ మేరు రమేష్, తెలుగు శాఖ అధ్యక్షులు టీ హజరతయ్య, రచయిత డాక్టర్ వెల్లాల వెంకటే శ్వరాచార్యులు గురజాడ చేసిన సాహిత్య కృషిని కొనియాడారు. అనంతరం మల్లికార్జున రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ పోదిలి నాగరాజు, డాక్టర్ ఎల్ రాజీవ్ బాబు, ఇతర విభాగాల అధ్యాపకులు సత్యనారా యణరెడ్డి,ఆదినారాయణ,గిడ్డయ్య, రాజశేఖర్ రెడ్డి,సురేష్, నీలయ్య, మనోహర రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అనాథలకు టీషర్ట్లు, పాయింట్లు పంపిణీ



ముద్దనూరు మేజర్ న్యూస్: అభం శుభం తెలియని అనాథల్లాగా ఉన్న మానసిక వికలాంగులకు టీ షర్టు, పాయింట్లు, పండ్లు, బెడ్లు, బిస్కెట్లు తదితర వాటిని పంపిణీ చేయడం జరిగింది. ముద్దనూరు పట్టణంలోని భూమా మెడికల్ స్టోర్ ఆధ్వర్యంలో భూమా భద్రారెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు . ముద్దనూరు మండలం కోడి గాండ్ల పల్లె సమీపంలో ఉన్న యేసు కరుణాలయం లోని మానసిక వికలాంగులందరికీ శనివారం నాడు టీ షర్టు, పాయింట్లు, పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు ఉచితంగా భూమాభద్రారెడ్డి పంపిణీ చేశారు.అలాగే వంట నూనెను కూడా అందించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# దారి దోపిడి ముఠా గుట్టు రట్టు



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కడప డిఎస్పీ రమాకాంత్ గారి పర్యవేక్షణ లో జిల్లా లోని ముఖ్యమైన రహదారులలో ప్రయాణించే లారీలను ఆపి డ్రైవర్ లను కొట్టి కత్తులు చూపించి చంపుతామని బెదిరించి డబ్బులు మరియు సెల్ ఫోన్ లను దౌర్జన్యంగా లాక్కుపోయే గ్యాంగ్ మరియు గంజాయి ని సరఫరా చేస్తూ అక్రమంగా అమ్మే ముఠా గురించి నిఘా ఉంచి కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్. రోషన్, కమలాపురం ఎస్.ఐ. ప్రతాప్ రెడ్డి ఎస్పీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కడప సిసిఎస్ ఎస్.ఐ. కమలాపురం సర్కిల్ సిఐ. రోషన్, సిఐ భాస్కర్ రెడ్డి కమలాపురం ఎస్ ఐ ప్రతాప్ రెడ్డి వల్లూరు ఎస్.ఐ. సంజీవ రాయుడు మరియు సిబ్బందికి రాబడిన కచ్చితమైన సమాచారం మేరకు ఈ దినం అనగా 21.09.2024 ఉదయం 09:00 గంటలకు మరియు సిబ్బంది సహాయంతో కమలాపురం మండలం, గంగవరం ఆర్చ్ వద్ద దుంపల వినోద్ కుమార్ ఏ రంగారావు ఏ మిడత, గుజ్జు సాయి, చక్రకొల్ల ప్రశాంత్, పందింటి ఉదయ కుమార్, యక్కలూరు మురళీధర్, కాకుల వెంకట సుబ్బయ్య, చింతకుంట నరహరి మరియు సిరిగిరెడ్డి ఆదికేశవ రెడ్డి లను పట్టుకుని, వారి నుండి 1,500 గ్రాముల గంజాను, 03 బైక్ లను మరియు లారీ లలో దోచుకోగా మిగిలిన 14,080 రూపాయల డబ్బులను స్వాధీన పరుచుకుని వారిపైన కమలాపురం పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదు చేయడము అయినది. చాపాడు మండలం, పల్లవోలు గ్రామానికి చెందిన దుంపల వినోద్ కుమార్ ఏ. రంగారావు ఏ.మిడత అనే వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించడం కోసం ఓ ఇంజనీరింగ్ కాలేజీ లో చదివే గుజ్జు సాయి, చక్రకొల్ల ప్రశాంత్, పందింటి ఉదయ కుమార్, యక్కలూరు మురళీధర్, సిరిగిరెడ్డి ఆదికేశవ రెడ్డి, కాకుల వెంకట సుబ్బయ్య మరియు చింతకుంట నరహరిలతోటి పరిచయం ఏర్పరుచుకుని వారితో కలిసి ఒక గ్యాంగ్గా ఏర్పడి రాత్రి సమయంలో ఒంటిమిట్ట, బద్వేల్, వల్లూరు, ముద్దనూరు, రాయచోటి, యర్రగుంట్ల, కమలాపురం, చాపాడు మొదలగు పోలీస్ స్టేషన్ పరిధిలోని నేషనల్ హైవే మీద తిరిగే లారీలను టార్గెట్గా చేసుకుని లారీలను ఆపి, లారీ డ్రైవర్ లకు కత్తులు చూపించి చంపుతామని బెదిరించి వారి వద్ద ఉన్న డబ్బులు మరియు సెల్ ఫోన్ లను దౌర్జన్యంగా లాక్కొని అక్రమ సంపాదన కు పాల్పడేవారు. వినోద్ కుమార్ వైజాగ్ నుండి గంజాయి తీసుకుని వచ్చి పై తెలిపిన వారి సహాయంతో సరఫరా చేయించి అక్రమంగా డబ్బులు సంపాదనకు పాల్పడుతూ చదువుకునే విద్యార్థులను చెడు అలవాట్లకు దారి మళ్ళించి వారి జీవితాలను నాశనం చేస్తూ, సమాజ వినాశనానికి పాల్పడుతున్నాడు. నేర పరంపర 02.09.2024 వ తేదిన రాత్రి సమయంలో చాపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మొబైల్ ఫోన్, 9,000 రూపాయల డబ్బు 15.09.2024వ తేదిన రాత్రి సమయంలో ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మొబైల్ ఫోన్ మరియు 15,000 రూపాయల డబ్బు 18.09.2024 వ తేదిన రాత్రి సమయంలో వల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మొబైల్ ఫోన్, 3,500 రూపాయల డబ్బు 20.09.2024 వ తేదిన రాత్రి సమయంలో ముద్దనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు మొబైల్ ఫోన్, 10 గ్రాముల బంగారు ఉంగరం, 15000 రూపాయల డబ్బు 20.09.2024 వ తేదిన రాత్రి సమయంలో యర్రగుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మొబైల్ ఫోన్ 7,500 రూపాయల డబ్బు 20.09.2024వ తేదిన రాత్రిసమయంలో కమలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 4,500 రూపాయల డబ్బులు స్వాధీనం చేసుకున్నారు. దయచేసి తల్లితండ్రులు వారి పిల్లల మీద శ్రద్ధ చూపి, పిల్లలు చెడు వేసనాలకు అలవాటు పడకుండా, వారి యొక్క కదలికలపై నిఘా ఉంచి, వారిని చెడు అలవాట్లుకు దూరముగా ఉంచుతూ, వారి యొక్క భవిస్యత్తు బాగుండే విధముగా శ్రద్ధ వహించాలను మనవి. దురద్రుష్టం ఏమిటంటే ఈ ముటా లో సుమారు 17 సంవత్సరం నిండిన బాల నేరస్తుడు కూడా ఉన్నాడు. కమలాపుతం సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అనగా గంజా, గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణా, మద్యం అక్రమ రవాణాకు సంబందించిన సమాచారాన్ని ప్రజలు డయల్ 100 కు గాని, సిఐ కమలాపురం సర్కిల్ 9121100529, ఎస్.ఐ. కమలాపురం 9121100532 ఫోన్ నంబర్లుకు తెలిపి వాటిని అరికట్టుటకు సహకరించవలసినదిగా మనవి. పై విధముగా సమాచారము ఇచ్చిన వారి వివరాలు గోప్యముగా ఉంచబడుతాయి. పోలీస్ శాఖ తరుపున తగిన పారితోషకము అందజేస్తామని తెలిపారు.

# సచివాలయ పరిధిలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

### వైద్య అధికారికి వినతి పత్రం సమర్పించిన డివైఎఫ్ఐ నాయకులు




గోపవరం, మేజర్న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రజలు సీజన వ్యాధులతో అల్లాడుతున్నారని వెంటనే ప్రతి సచివాలయ పరిధిలో వైద్య అధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కె ఆదిల్లు అన్నారు. శనివారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైద్య అధికారి సుబ్బారెడ్డి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్.కే.ఆదిల్ మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులలో ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరికి సీజన్ వ్యాధులు అయినటువంటి మలేరియా టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి ఇంట్లో చిన్న పిల్లలకు మొదలుకొని పెద్దవాళ్ల వరకు జ్వరాలు వచ్చి అనేక ఇబ్బందులు పడుతూ ప్రవేట్ ఆస్పత్రులపై ఆధారపడి ఉన్నారు ప్రైవేట్ ఆస్పత్రులు వెళితే టెస్టులు పేరుతో మందులపై వేలకు రూపాయలు ఫీజులు వేస్తూ ఫీజులు కట్టలేక అప్పు తెచ్చుకుంటూ పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వ వైద్య అధికారులు స్పందించి ప్రతి సచివాలయ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తే ప్రజలకు వైద్యం అందించాలని వారు కోరారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరా టాలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు ఎస్కే ఫాతిమా ఎస్కే ఖలీల్ భాషా సహాయ కార్యదర్శులు యువరాజ్ రాజు మాఫీ రా తదితరులు పాల్గొన్నారు

# ఇది మంచి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

### కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్



యర్రగుంట్ల, మేజర్న్యూస్ ఎన్డీ ఏ కూటమి ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి వచ్చి వందరోజు లైన సందర్భంగా స్థానిక యర్రగుంట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు నియోజకవర్గం జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ప్రజలకు మంచి పరిపాలన అందిస్తుందని, నిరుద్యోగుల భవిష్యత్తు కొరకై మెగా డీఎస్సీ పై సంతకం చేయడం, అలాగే అవ్వ తాతలకు 4000 రూపాయలు, వికలాంగులకు 6000 పెన్షన్ అందజేస్తున్నామని, వీటితోపాటు దాదాపు లక్షల మంది పేద ప్రజలకు కేవలం ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ ద్వారా ఆహారాన్ని అందిస్తున్నామని ,గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ ఆక్ట్ ను కూడా రద్దు చేశామని ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేవలం 100 రోజుల్లోనే పంచాయతీరాజ్ శాఖకు కేంద్ర ప్రభుత్వం సహాయంతో దాదాపు రెండువేల కోట్లను విడుదల చేయడం జరిగిందని ,అలాగే 13326 గ్రామపంచాయతీలో ఒకటే రోజు గ్రామసభ నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించిందని వీటితోపాటు క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమాన్ని, 15.4 కోట్ల రూపాయలను హరితవనాల కోసం విడుదల చేయడం జరిగిందని, ఇటీవల సంబంధించిన వరదలను కూడా కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఎదుర్కొందని, కేవలం పవన్ కళ్యాణ్ తన సొంత నిధి నుంచి ఆరు కోట్ల రూపాయలను అందజేయడం జరిగిందని ఇందులో ఒక కోటి రూపాయలను తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్ కి, ఇంకొ కోటి రూపాయలను ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్కి మిగతా నాలుగు కోట్ల రూపాయలను 400 పంచాయతీలకు ఒక్కొక్క పంచాయతీకి లక్ష రూపాయల తరపున అందజేయడం జరిగిందని ఇది మంచి ప్రభుత్వం-ప్రజా ప్రభుత్వం అని తెలియజేయడం జరిగింది.

# మున్సిపాలిటీ పరిధిలో మెడికల్ క్యాంపులు నిర్వహించండి

### వైద్య అధికారి సుబ్బారెడ్డి డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ వినతి




బద్వేల్, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయ కార్యాలయాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్య అధికారిక శనివారం విన తి పత్రం ఇచ్చిన ఇచ్చిన డివైఎఫ్ఐ నాయకులు. బద్వేల్ మున్సిపాలిటీ పరి ధిలో ఉన్నటువంటి ప్రజలు సీజన వ్యాధుల బారిన పడి ప్రజలు అల్లాడు తున్నారని వారు తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బందితో ప్రతి సచివాలయ పరిధిలో అధికారులు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని డివైఎఫ్ఐ బద్వేల్ పట్ట ణ అధ్యక్ష కార్య దర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కె ఆదిల్ లు అన్నారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మ స్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులలో ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరికి సీజన్ వ్యాధులు అయినటువంటి మలేరియా టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు ప్రతి ఇంట్లో చిన్న పిల్లలకు మొదలుకొని పెద్దవాళ్ల వరకు జ్వరాలు వచ్చి అనేక ఇబ్బందులు పడుతూ ప్రవేట్ ఆస్పత్రులపై ఆధారపడి ఉన్నారు ప్రైవేట్ ఆస్పత్రులు వెళితే టెస్టులు పేరుతో మందులపై వేలకు రూపాయలు ఫీజులు వేస్తూ ఫీజులు కట్టలేక అప్పు తెచ్చుకుంటూ పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ ఇబ్బందు లను గుర్తించి ప్రభుత్వ వైద్య అధికారులు స్పందించి ప్రతి సచివాలయ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తే ప్రజలకు వైద్యం సేవలు అందించాలని వారు కోరారు లేనిప క్షంలో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడ తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు ఎస్కే ఫాతిమా ఎస్కే ఖలీల్ భాషా సహాయ కార్యదర్శులు యువరాజ్ రాజు, మాఫీరా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి సీఎం చంద్రబాబు వందరోజుల పాలన నిదర్శనం - టిడిపి నాయకుల హర్షం



మదనపల్లె,మేజర్‌న్యూస్ : ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై శనివారం నాటికి 100 రోజుల పాలనను దిగ్విజయం పూర్తి చేసుకుంది.ఇందులో భాగంగా టిడిపి నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణారెడ్డి, డ్యాన్స్ రెడ్డెప్ప, కంచర్ల మల్లికార్జున నాయుడు,త ొమ్మిశెట్టి రామకృష్ణ, ఎం.వేమయ్య, జీవి నాయుడు,వేల్పుల వెంకటేష్ తదితరులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా అరాచక పాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించేందుకు సీఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపితో కలిసి పోరాటం చేశారని,తద్వారా కూటమికి ప్రజలు చారిత్రాత్మక విజయం అందించారన్నారు. అనంతరం పాలన చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారన్నారు.ముఖ్యంగా సామాజిక పెన్షన్ల పెంపు,అన్న క్యాంటీన్ల ప్రారంభం,మెగా డీఎస్సీ వంటి పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగ భృతి అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం యొక్క స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికించి ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



కలసపాడు, మేజర్‌న్యూస్ : సిబిటి పోరుమామిళ్ల క్రైస్ట్ చర్చ్ వారి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ట్రస్ట్ కడప జిల్లా ఉమెన్స్ కమిటీ వారు కలసపాడు మండలంలోని గంగాయ పల్లె లో కొంతమంది నిరాశ్రయులకు ఆహారం పండ్లు పంపిణీ చేశారు. దీనికి స్ఫూర్తి ఏసుక్రీస్తు వారి ప్రేమ ,ఆయన బోధనలు మాకు నేర్పించి నేర్పిస్తున్న ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ట్రస్ట్ ఫౌండర్ జయశాలి పి.డి.సుందర్ రావు మాకు స్ఫూర్తినిచ్చారు అని ఏఐటసిసి ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబిటి జమ్మలమడుగు ప్రిన్సిపల్ రాజేంద్ర కడప జిల్లా ప్రెసిడెంట్ సుమతి, సభ్యులు రమ్య, సౌమ్య,కోఆర్డినేటర్ శివయ్య, కిషోర్ పాల్గొన్నారు.

# మొక్కల పోషకాహార ఉత్పత్తులను విడుదల చేసిన శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్




కడప,మేజర్‌న్యూస్ : డిసిఎం శ్రీరామ్ లిమిటెడ్యొక్క విభాగం, శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్, తమ నూతన పంట రక్షణ స్పెషాలిటీప్లాంట్ న్యూట్రిషన్ ఉత్పత్తులను విడుదల చేసిందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బిజినెస్ హెడ్ సంజాయచ్చాబ్బరు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఆవిష్కరణల సరిహద్దులను శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ అధిగమిస్తూ నే ఉందన్నారు. ఈ కొత్త ఉత్పత్తి ఆవిష్కరణలు పెంపకంధారులు అభివృద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించే స్థిరమైన వ్యవసాయ పద్ధతులను నడిపే అత్యాధునిక పరిష్కారాలతో సాధికారతకు కల్పించడానికి కంపెనీ నిబద్ధతకు అనుగుణంగా ఉంటాయాన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని హెూటల్ మినర్వా గ్రాండ్ , విజయవాడలో ఈ కార్యక్రమం జరిగింది, ఈ వినూత్న పరిష్కారాల ఆవిష్కరణ కార్యక్రమానికి ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖఛానెల్ భాగస్వాములు హాజరయ్యారు.తన క్రిమిసంహారక పోర్ట్‌ఫోలియోను బలోపేతంచేయడానికి, ప్రపంచంలో ఆవిష్కరణలతో రాణిస్తున్న కంపెనీల భాగస్వామ్యంతో కలిసి శ్రీరామ్ సైషో, శ్రీరామ్ క్రోన్ మరియు శ్రీరామ్ ట్రెక్చర్‌లనువిడుదల చేసింది. ఈ శక్తివంతమైన క్రిమిసంహారకాలు వరుస పంటలు మరియు ఉద్యాన పంటలలోఎక్కువగా కనిపించే రసం పీల్చే, ఆకు నమిలే పురుగుల నుండి మెరుగైన పంట రక్షణను అందించడానికిపేటెంట్ పొందిన సాంకేతికతలతో సూక్ష్మంగా రూపొందించబడ్డాయి. ప్రతిఘటన అభివృద్ధినితగ్గించడానికి రూపొందించబడిన ఈ ఉత్పత్తులు ఆరోగ్యకరమైన పంటలను అధికదిగుబడులను ప్రోత్సహిస్తాయన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించి సహకరించండి : సిఐ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసువారికి సహకరించాలని సిఐ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని స్టేట్ బ్యాంక్ నుండి పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా ఉన్న ద్విచక్ర వాహనాలు, తోపుడు బండ్లను ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పెట్టుకోవాలన్నారు. గంటలకొద్ది షాపుల వద్ద ద్విచక్ర వాహనాలను పెట్టరాదు అన్నారు. యువత ద్విచక్ర వాహనాలు అతివేగంతో నడిపి ప్రమాదాలకు గురికావద్దన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండారెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తుకు కాదు... సేవకు కావాలి బానిస



గోపవరం మేజర్‌బద్వేల్ కడప జిల్లా స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో, ఎస్ఆర్‌హెచ్ఆర్‌సి ఆధ్వర్యంలో శ్రీ రాచపూడి డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణ పక్షోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ రాచపూడి సాయి వెంకట కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ సి.ఐ రాజగోపాల్, గోపవరం సి.ఐ నాగభూషణం, గవర్నమెంట్ సూపర్నెంట్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు సి.ఐ రాజగోపాల్ నాగభూషణం మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని ఆ మత్తులో అమ్మాయిలు, మహిళలు, విద్యార్థులు పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, దొంగతనాలు చేస్తున్నారన్నారు. మత్తు పదార్థాలను సరఫరాచేసేవారు కానీ, వాటికి అలవాటు పడిన వారు కానీ అసాంఘిక అలవాట్లను ప్రేరేపించే వారుగా, కారకులుగా శిక్షార్హులే అన్నారు. మాదకద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్,డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్జె న్సస్ చట్టాలను తీసుకువచ్చిందన్నారు. మత్తు పదార్థాలకు బానిసలవ్వకుండా మంచి నడవడిక, నైతిక విలువలు పెంపొందించుకుని మంచి పౌరులుగా ఎదగాలని యువతకు, పిలుపునిచ్చారు. అలాగే మాదకద్రవ్యాలు ఎవరైనా అమ్మితే మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.గవర్నమెంట్ సూపర్నెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సరదాగా మొదలయ్యే మత్తుమందుల వాడకం క్రమక్రమంగా మొదట్లో ఉచితంగా ఇస్తూ ఆ తర్వాత అడిగి తీసుకుంటూ ఆ తర్వాత ఇంట్లో డబ్బులు దొంగలించి మత్తు పదార్థాలు తెచ్చుకుంటూ, అది చాలకుంటే దానికి అలవాటుకు బానిసై వస్తువులు అమ్మేస్తూ దొంగతనాలకు పాల్పడుతూ తప్పులు మీద తప్పులు చేస్తున్నారు అని అన్నారు. మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన జ్ఞాపకశక్తిని కోల్పోవచ్చు. చదివే చదువు మీద ఆసక్తిని కోల్పోవచ్చు, చేసే పని మీద ఆసక్తిని కోల్పోవచ్చునన్నారు.

# పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

### గతంలో ఇఓగా పనిచేసిన నాగభూషణం రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక గ్రామపంచాయతీకి సంబంధించి గత 2016-17, 2017-18 కాల వ్యవధిలో నిధుల దుర్వినియోగంపై అధికారులు విచారణ చేపట్టారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ అధికారులు జమ్మలమడుగు డిఎల్పిఓ విజయభాస్కర్, ఇఓపిఆర్డి షాకీర్ ఆలిఖాన్, గుండ్లకుంట పంచాయతీ కార్యదర్శి బషీర్ బాషా, వేపరాల మదన్ రెడ్డి, వెలవలి కార్యదర్శి శ్రీనివాసులు విచారణ నిర్వహించారు. సంబంధిత కాల వ్యవధిలో పంచాయతీ నిధులు దుర్వినియోగం అయినట్లు వేంపల్లె టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ నైపథ్యంలో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. దీంతో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు జమ్మలమడుగు డిఎల్పిఓ నేతృత్వంలో విచారణ జరిపి, నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో విచారణ అధికారులు పలు రికార్డులను పరిశీలించారు. అప్పటి కాలంలో వేంపల్లె గ్రామ పంచాయతీ ఇఓగా నాగభూషణం రెడ్డి పనిచేశారు.

# పులివెందుల కళాశాల సీట్లు విషయమై రాష్ట్ర ప్రభుత్వం యన్‌ఎంసికి రాసిన లేఖను వెనక్కి తీసుకోవాలి

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం - ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్

జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యా ప్రైవేటీకరణ చేయడం కోసం ప్రయత్నాన్ని మానుకోవాలని, పులివెందల కళాశాల సీట్లు విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఎన్.ఎం.సి కి రాసిన లేక ని వెనక్కి తీసుకోవాలని జమ్మలమడుగు పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్లకార్డ్స్ లతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో నూతన ప్రభుత్వం విద్యా వ్యాపారి కరణకు శ్రీకారం చుట్టింది అందులో భాగంగా విద్యలో అత్యున్నతమైనటువంటి వైద్య విద్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది రాష్ట్రవ్యాప్తంగా 12 ఎంబిబిఎస్ కళాశాలలో నిర్మాణంలో ఉన్నాయి అందులో 2024-25 విద్యా సంవత్సరం కోసం పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పాడేరు ప్రాంతాలలో నూతన ఎంబిబిఎస్ కళాశాలలో పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగింది ఎన్ఎంసి ప్రతి కళాశాలలో 150 మంది విద్యార్థులు సీట్లు కేటాయించి ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించుకోవడం కోసం అనుమతి కూడా జారీ చేసింది కానీ రాష్ట్ర ప్రభుత్వం పాడేరు లో ఉన్నటువంటి మెడికల్ కళాశాలలో కేవలం 50 సీట్లు మాత్రమే అనుమతి స్వీకరించి మిగిలిన 700 ఎంబిబిఎస్ సీట్లు మేము నిర్వహించలేము కళాశాలలో నడపలేము అని చెప్పి ఎన్ఎంసి కు లేఖ రాయడం చాలా దౌర్భాగ్యం అందులో భాగంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మంత్రి ఈ రాష్ట్రంలో వైద్యశాఖ మంత్రిగా బాధ్యతలు చూస్తున్నారు ఇలాంటి సందర్భంలో ఐదు నూతన మెడికల్ కళాశాలలో నిర్వహించలేమని ఎన్ఎంసికు లేఖ రాయడం 700 సీట్లు రద్దు కావడం అంటే రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి విద్యార్థులను వైద్య విద్యకు నేరుగా దూరం చేసే ప్రయత్నం మాత్రమే కొనసాగుతుంది సందర్భంలోనే ప్రైవేట్ మెడికల్ కళాశాలకు వత్తాసు పలుకుతున్నట్టు ప్రత్యక్షంగా విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాజానికి అర్థమవుతుందన్నారు అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మరో ఏడు ఎంబిబిఎస్ మెడికల్ కళాశాలలో నిర్మాణంలో ఉండగా ఆ కళాశాలలో నిర్మాణం జరగకుండగా ఆపివేయడం




చాలా దౌర్భాగ్యమైన విషయం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పేద మధ్య తరగతి కుటుంబలలో ఉన్నత విద్య చదువుకోవాలని కోటి ఆశలతో లక్షల రూపాయలు ఖర్చు చేసి నీటు కోచింగ్ సంవత్సరాలు తరబడి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఆశ ను నిరాశ చేయడం తప్ప మరి వేరే మార్గం ఏమీ లేదు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 కళాశాలలను పూర్తిస్థాయిలో పూర్తిచేసి ప్రారంభిస్తే ఒక కళాశాలకు 150 సీట్లు చొప్పున భర్తీ చేసినప్పటికీ అందులో ఆల్ ఇండియా కోట కింద 112 సీట్లు పోయినప్పటికీ మిగిలిన దాదాపు 1700 సీట్లు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు చదువుకోవడానికి అవకాశం ఉంటుంది కానీ ప్రభుత్వం ఇవన్నీ మర్చిపోయి ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలో భాగంగా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్ రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నేరుగా ప్రభుత్వ మెడికల్ కళాశాలనే మూసివేసే ప్రయత్నం చేస్తున్న విధానాలన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నీట్ కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులతో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇసాక్, దస్తగిరి, రాజ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగుబంగారం జి ఉప్పలపాడు అభయాంజనేయ స్వామి



జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: జమ్మలమడుగు తాలూకా మైలవరం మండలం గొల్లపల్లి ఉప్పలపాడు నందు వెలసిన అభయ ఆంజనేయస్వామి కలియుగ ప్రత్యక్ష దైవంగా ప్రజలు కోరుకున్న వరాలు అందిస్తారని ఆలయ పూజారి సత్యనారాయణ స్వామి పత్రికాముఖంగా తెలియజేశారు. అనంతరం అర్చకులు పవన్ స్వామి మాట్లాడుతూ భక్తులు ప్రతి శనివారము ఇక్కడికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని వారి మొక్కల ప్రకారం స్వామివారికి ప్రదక్షిణలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాద వితరణ స్వీకరిస్తారని పవన్ స్వామి తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ పూజారి సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ భక్తులు నమ్మకంతో ఇప్పలపాడుకు విచ్చేసి వారి కోరుకున్న ముక్కలను స్వామివారి చుట్టూ ప్రదక్షిణలు చేసి ముక్కలు కోరుకున్న వారికి స్వామివారి కటాక్షం ఎల్లవేళలా ఉంటుందని ఆలయ పూజారి తెలియజేశారు. ఇక్కడ వెలిసిన ఆంజనేయస్వామి ఎంతో మహిమ గల వారిని భక్తులు నిష్టతో స్వామివారిని ప్రార్థించి తమ యొక్క కోరికలను నెరవేర్చి,కష్టాలను రూపుమాపాలని కోరుకుంటారని తెలియజేశారు. ప్రతి శనివారము భక్తులుగా విచ్చేసి స్వామివారికి కొబ్బరికాయ సమర్పించి మొక్కలు తీర్చుకునే ప్రసాదం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని విచ్చేసిన భక్తులు లక్ష్మయ్య తెలిపారు.

# తిరుమల లడ్డులో కల్తీ ఉందని చెప్పడం సబబు కాదు

## వైసిపి ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి



జమ్మలమడుగు రూరల్,మెజర్‌న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి పవిత్ర ప్రసాదమైన తిరుమల లడ్డులో కల్తీ జరిగిందని చెప్పడం చాలా బాధాకరమని జమ్మలమడుగు ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి కార్యాలయంలో తిరుమల లడ్డుపై సమావేశం నిర్వహించారు. ఎంత పవిత్రమైన తిరుమల లడ్డులో ఆవుకోవు, వెజిటేబుల్ నూనెలో కలిపి తయారుచేస్తున్నారు ఈ విధమైనటువంటి వ్యాఖ్యలు చేయడం వలన ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన తిరుమల వెంకటేశ్వర స్వామి భక్తులు మనోభావాలు దెబ్బతింటాయని తెలియజేశారు. ఇది కేవలం రాజకీయ కక్షపూరితమైనటువంటి చర్యగా కనిపిస్తోందని ఇందులో ఏ మాత్రం నిజం లేదని తెలియజేశారు. ఒకటి మూడుసార్లు తిరుమల లడ్డు తయారీలో నూనెలను పరీక్షిస్తారని స్వామివారి లడ్డుకు ఎంతో విశిష్టతుందని తెలిపారు. లడ్డున పరీక్షించింది తర్వాతే లడ్డు తయారీకేంద్రానికి పంపిస్తారని తెలియజేశారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్నటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల లడ్డులో కల్తీ జరిగిందని వ్యాఖ్యలు చేయడం సబబు కాదని ఈ కార్యక్రమం పై సుదీర్ఘ విచారణ జరిపించిన తర్వాత ఇది విధి విధానాలు చర్యలు నిజా నిజాలు తెలియజేయాలని కోరారు.

# వెలుగు ప్రత్యేక పాఠశాలలో వరల్డ్ అల్జీమర్స్ డే



మదనపల్లె,మేజర్ న్యూస్ : అమ్మచెరువు మిట్టనందుగల వెలుగు పాఠశాలలో వరల్డ్ అల్జీమర్స్ డేని శనివారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ చంద్రశేఖర్ అనస్థిటిక్, డాక్టర్ ఉష ఈ.ఎన్.టి స్పెషలిస్ట్ హాజరయ్యారు.వీరికి వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ లీనాకుమారి,సోషల్ వర్కర్ ఎం.గీత,వార్డెన్ స్వీటీ,వృద్ధులు సాదరంగా ఆహ్వానించారు.అదేవిధంగా తోళ్ళపార్వతమ్మ మరియు తోళ్ళ రెడ్డెప్ప అండ్ ఎన్.సరస్వతి మరియు ఈరన్న వారి మనవడు డాక్టర్ చంద్ర శేఖర్ అనస్థిటిక్ మరియు డాక్టర్ ఉష ఈ.ఎన్.టి స్పెషలిస్ట్ కుమారుడు టీ.యోగిత్ పుట్టినరోజు సందర్భంగా వెలుగు సంస్థలోని చిన్నారులకు మరియు వృద్దులకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డెన్ స్వీటీ మాట్లాడుతూ అల్జీమర్స్ వ్యాధి యొక్క లక్షణాలు మరియు చికిత్స గురించి వృద్ధాశ్రమంలోని వృద్దులకు అవగాహన కల్పించారు.అనంతరం డాక్టర్ ఉష మాట్లాడుతూ వృద్ధాప్యంలో వచ్చే మార్పుల గురించి,ఆ మార్పులకు భయపడకుండా స్వచ్చందంగా ముందుకు వచ్చి కుటంబ సభ్యులకు,అదేవిధంగా వైద్యులకు తెలియపరచాలని,ఈ మతిమరుపును ఒక వ్యాధిగా కాకుండా శరీరంలో జరిగే ఒక చిన్న మార్పు అని తెలుసుకొని దానికి సరిపడా చికిత్స తీసుకోవాలని తెలియజేశారు.చివరగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి ముఖ్య అతిధులను శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ వృద్దులు పాల్గొన్నారు.

# హ్యాండ్‌బాల్ లో కడపకు డబుల్ క్రౌన్

## ముగిసిన హ్యాండ్‌బాల్ పోటీలు




వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక జడ్పీ క్రీడా మైదానంలో 38వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ పోటిల్లో మొదటి స్థానాన్ని సంపాదించి, కడప జట్టు డబుల్ క్రౌన్ సాధించింది. రెండు రోజుల పాటు జరిగిన పోటీలు శనివారం ముగిసింది. విజేతలకు మాజీ ఎంపీ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి చేతుల మీదుగా ట్రోఫీ, మెడల్స్, ప్రతిభా పత్రాలు అందజేశారు. అనంతరం క్రీడాకారులను అభినందించారు. బాలుర విభాగంలో కడప, సత్యసాయి జిల్లా జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానం సాధించారు. కర్నూలు, చిత్తూరు జిల్లా జట్లు సంయుక్తంగా తృతీయ స్థానాల్లో నిలిచాయి. అలాగే బాలికల విభాగంలో కడప, గుంటూరు జిల్లా జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందాయి. కర్నూలు జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. మొత్తం 16 జిల్లాల జట్టు ఈ పోటీల్లో పాల్గొని పోటీ పడ్డాయి. ముగింపు కార్యక్రమంలో జడ్పీటిసి ఎమ్. రవికుమార్ రెడ్డి, ఏపి హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, జర్నలిస్టుల స్పోర్ట్స్ రాష్ట్ర కన్వీనర్ భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి, చాంపియన్షిప్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్, హెచ్‌ఎం శివమునెమ్మ, ఉపాధ్యాయుల సంఘం నేత సంగమేశ్వర రెడ్డి, ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రతినిధి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.